

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. No H. 506 FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO సంపుటం 52, సంచిక 224



విజయవాడ, గురువారం 18-11-1965 THE ANDHRA PATRIKA MORNNIG * * 6 పుటలు 8 పైసలు

భారత్‌పై చైనా, పాకిస్తాన్‌ల సమష్టి దండయాత్ర ప్రమాదం

రాష్ట్ర గవర్నర్ల సమావేశంలో రాష్ట్రపతి, ప్రధానుల హెచ్చరిక

దృఢచిత్తంతో ద్విముఖప్రమాదాన్నెదుర్కొనడం వినా మార్గాంతరం లేదని రాధాకృష్ణ ఉద్బోధ

న్యూఢిల్లీలో రాష్ట్ర గవర్నర్ల సమావేశం ప్రారంభం

న్యూఢిల్లీ, నవంబరు 17 :

చైనా, పాకిస్తాన్‌లు రెండూ కలసి భారత దేశంపై దండయాత్ర చేసే ప్రమాదం కలదని రాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రిగార్లు నేడిక్కడి రాష్ట్రాల గవర్నర్ల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ హెచ్చరించారు.

భారత ప్రాదేశిక సమగ్రతకు, ప్రజాస్వామ్య బద్ధమైం ప్రజల జీవన విధానానికి చైనా, పాకిస్తాన్‌లనుంచి ప్రమాదం ఎదురైన దృష్ట్యా, ఎలాంటి ఐపత్కర పరిస్థితిలైనా దృఢచిత్తంతో ఎదుర్కొనడానికి మనం సిద్ధపడకుండకుంటే వేరుమార్గం లేదని రాష్ట్రపతి చెప్పారు.

పాకిస్తాన్‌తిరిగి అత్యతన భావిలోనే "మన వజలైన, మన భూభాగంపైన" దుస్సాహసానికి ఒడిగట్ట వచ్చునని రాష్ట్రపతి హెచ్చరించారు.

ఈసారి కమ్యూనిస్టు చైనా కూడా, పాకిస్తాన్‌తో చేతులు కలిపి భారత్‌పై సైనిక దుస్సాహసానికిదిగే అవకాశాలను త్రోసిపుచ్చజాలమని ఆయన అన్నారు.

పాకిస్తాన్‌తో యుద్ధ విరమణ అంతకంటే ఒప్పందం కాదని, యుద్ధ విరమణ అనేది అదే సమయంగా ఉల్లంఘిస్తున్నప్పుడు, ఆందుచేత శత్రు చర్యలు తిరిగి ప్రారంభం కాబోవని తలంచడం అవివేకమని భావించరాదని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ ప్రభుత్వపు పోకడలలో మార్పు వచ్చిన సూచన లేదని పేర్కొనడం లేదని, దానివల్ల అత్యతన భావిలో పాకిస్తాన్ భారత ప్రజలపైన, భారత భూభాగంపైన తిరిగి దుస్సాహసానికి ఒడిగట్ట బోదని భావించడానికి వీలులేదని ఆయన పేర్కొన్నారు.

పాకిస్తాన్‌తో శాంతియుతంగా వ్యవహరించడానికి న్యాయ సమ్మతమైన, గౌరవప్రదమైన పరిష్కారాన్ని కుదుర్చుకొనడానికి మనం సిద్ధమేనని ఆయన పునరుద్ఘాటించారు.

అయితే మన ఆంతరంగిక వ్యవహారాలలో యటివారు జోక్యం చేసుకొనడానికి ఏ మాత్రం అనుమతించబోమని ఆయన స్పష్టంగా చెప్పారు.

"కాశ్మీర్‌లో ఏవైనా ఆంతరంగిక సమస్యలంటూ ఉన్నట్లయితే, భారత దేశంలోని ఇతర రాష్ట్రాల సమస్యలను పరిష్కరిస్తున్నట్లుగానే వాటిని కూడా మనం పరిష్కరించుకొంటాము" అని రాష్ట్రపతి స్పష్టం చేశారు.

ప్రజలు నేడు మనం అంతా ఒకే జాతికి చెందిన వారి మన్న విషయాన్ని గుర్తించారని, వారిలో రాజకీయ పరిజ్ఞానం పరిపక్వం చెందినదని, ప్రస్తుత అత్యవసర పరిస్థితితో ప్రధానాంశం యిదేనని, ఇందుకు సంతోషంతో గర్విస్తున్నానని ఆయన చెప్పారు.

"భవిష్యత్తులో ఏలాంటి పరిస్థితి ఎదురైనప్పటికి, ఎలాంటి ఇబ్బందులను ఎదుర్కొనవలసి వచ్చినప్పటికి, భారత ప్రజలు ఏదే విధమైన వ్యతిరేకతకు, స్థిర సంకల్పాన్ని ప్రదర్శించ గల రచడంలో నాకెలాంటి సందేహం లేదు." అని డాక్టర్ రాధాకృష్ణన్ అన్నారు.

ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా, దేశంలోని పరిస్థితిని రాష్ట్రపతి సమీక్షిస్తూ, ఆహారం, పరికరాలు, పరిశ్రమలకు అవసరమైన పరికరాలు అనే రెండు ప్రధానాంశాలపైనే మన కృషిని కేంద్రీకరించ వలసి ఉన్నదని చెప్పారు.

రక్షణ, ఆర్థిక రంగాలలో స్వయం స్వావలంబనను సాధించుకొనడం కోసం దేశం పోరు, విదేశాలలోను వనరులను సమీకరించుకొనవలసి ఉందని ఆయన తెలిపారు.

ఆహార రంగానికి, సైనిక రంగం అంతటి ప్రాధాన్యం ఉందని, అందుచేత ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీల సమస్య పట్ల రాష్ట్ర ప్రభుత్వాలు తమ దృష్టిని ఎక్కువగా కేంద్రీకరించాలని ఆయన ఎజ్జప్తి చేశారు.

మిగులు రాష్ట్రాలు, కొరత రాష్ట్రాలకు ఆహార పదార్థాలను సరఫరా చేయాలని, ఇందుకోసం మిగులు రాష్ట్రాలలోని వినియోగదారులు కొంత త్యాగం చేయాలని ఆయన చెప్పారు.



రేషనింగ్ పట్ల కొన్ని రాష్ట్రాల అయిష్టత

పెద్ద నగరాలలో చట్టబద్ధమైన రేషనింగ్

(మిగతా 2 వ పేజీలో)

ఫక్తూన్ల హక్కులకు గఫర్‌ఖాన్ కృషి

భారత్ సహకరించ గలదని లోక్‌సభలో స్వరణ్‌సింగ్ వెల్లడి

న్యూఢిల్లీ, నవంబరు 17 : పరిపాడ్డు గాంధి ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ భారత్‌కు వస్తే ఆహ్వానించ గలమని, ఫక్తూన్ ప్రజల సహజ వాంఛితాలను నెరవేర్చుకునేందుకు ఆయన ఇక్కడ ఏ కార్యక్రమం నిర్వహించుకున్నా అవకాశం యివ్వగలమని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో చెప్పారు.

విదేశ వ్యవహారాలపై చర్చకు శ్రీ స్వరణ్ సింగ్ సమాధానమిస్తూ శ్రీ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ పట్ల మనకు అమితమైన గౌరవం, వాత్సల్యం ఉన్నాయని ప్రకటించగానే సభ్యులు హర్షధ్వనాలు చేశారు.

మన స్వాతంత్ర్య సాధనమే లక్ష్యంగా పోరాడిన వీరుడు శ్రీ గఫర్‌ఖాన్ ఇరువురి, వరుస పరిపాలన నుంచి ఈ భేదభావాన్ని విమోచన చేసేందుకు ఆయన పోరాడాలని శ్రీ స్వరణ్ సింగ్ పిలుపిందారు. ఆ మహోన్నతుడుపట్ల మనకు గౌరవం మాత్రమే కాదు, విదేశాంగ మంత్రి హర్షధ్వనం చేశారు.

పాకిస్తాన్‌లో ఉన్న శ్రీ ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ గురించి అంతకు ముందు చర్చలో సభ్యులు ప్రస్తావించారు.

ఫక్తూన్లకు స్వాతంత్ర్యం, సహజ వాంఛితాలు నిరాకరించబడుతున్నాయనే విషయంలో మనం అప్రమత్తంగా ఉన్నామని, వారి పోరాటం పట్ల మనకు సానుభూతి కలదని శ్రీ స్వరణ్‌సింగ్ చెప్పారు. ఈ సందర్భంలో శ్రీ గఫర్‌ఖాన్ చేసే కృషిని బలపరచ గలమని విదేశాంగ శాఖ మంత్రి వివరించారు.

న్యూఢిల్లీ, నవంబరు 17 : రొడీషియా నుంచి దిగుమతులను ఆ దేశానికి ఎగుమతులను, ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ జరపరాదని భారత ప్రభుత్వ వాణిజ్యమంత్రిత్వశాఖ నేడు నిషేధాజ్ఞను జారీచేసింది.



బెహ్రూ జయంతి సందర్భంగా బాలల సమావేశం జరిగింది. ప్రధాని ఆ సమావేశానికి హాజరైనారు.

1966-'67 రాష్ట్ర ప్రణాళికకు పెట్టుబడి రు. 79.25 కోట్లు

ప్రణాళికాసంఘం ఆమోదం; నాలుగుకోట్ల మేరకు అదనపు పన్నులు తప్పని సితి

న్యూఢిల్లీ, నవంబరు 17 :

1966-67 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ ప్రణాళికకు 79.25 కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టటానికి ప్రణాళికా సంఘం ఆమోదం తెలిపింది.

ఇందులో సుమారు 50 కోట్ల రూపాయలమేరకు కేంద్రప్రభుత్వ సహాయం ఉండవచ్చును. 1966—67 సంవత్సరంలో చేయబడే అదనపు పన్నులవల్ల లభించే నాలుగుకోట్ల రూపాయలు, వర్తమాన సంవత్సరంలో చేసిన పన్నులవల్ల లభించే రెండు కోట్ల రూపాయలలో కలిపి, రాష్ట్ర వనరులు మొత్తము 29.25 కోట్ల రూపాయలు ఉంటుపని అంచనా వేయబడింది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అశోక్‌మెహతా రెండు గంటల పాటు చర్చలు జరిపారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం నిర్వహించే పథకాలలోనే ఉండాలని నిర్ణయించబడింది. అయితే వచ్చే ఏటి ప్రణాళికలో శ్రీశైలం, దిగువ సీలేరు ప్రాజెక్టులకు, ప్రణాళికా సంఘం ఏర్పాట్లుచేసింది.

బ్రిటిష్ హైకమిషన్‌పై ఆఫ్రికన్ విద్యార్థులదాడి

న్యూఢిల్లీ, నవంబరు 17 : రొడీషియా పట్ల బ్రిటన్ అనుసరిస్తున్న విధానానికి నిరసనగా 38 మంది ఆఫ్రికన్, అరబ్ దేశాల విద్యార్థులు నిన్న ఇక్కడి బ్రిటిష్ హైకమిషనర్ కార్యాలయంముందు ప్రదర్శనజరిపారు.

విద్యార్థులు హైకమిషన్ ఆవరణలోకి ప్రవేశించి కిటికీల అద్దాలను బద్దలుకొట్టారు. యూనియన్ జాక్ పతాకాన్ని అవనతం చేసి దానిని తగులబెట్టారు.

సమితిలో పెకింగ్ ప్రాతినిధ్య తీర్మానం త్రోసివేత

ఐక్యరాజ్య సమితి, నవంబర్ 17 కమ్యూనిస్టు చైనాకు ప్రాతినిధ్యం కల్పించాలన్న ప్రతిపాదనను ఐక్యరాజ్య సమితి సర్వప్రతినిధి సభ నేడు త్రోసిపుచ్చింది

వచ్చేఏడు న్యూస్ ప్రింట్ పరిస్థితి విషమం

ఇందిరాగాంధి హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 17 : వచ్చే ఆర్థిక సంవత్సరంనుండి న్యూస్‌ప్రింట్ అదా చేయటానికి అవసరమైన చర్యలు తీసుకొనకపోయినట్లయితే, పరిస్థితి అత్యంత క్లిష్టం కాగలదని కేంద్ర సమాచార, బ్రాడ్‌కాస్టింగ్ శాఖామంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నేడు వార్తాపత్రికలవారిని హెచ్చరించారు.

"పి. ఎల్. 480 ని రాజకీయ ఒత్తిడికి వాడడం లేదు"

అమెరికా రాయబారి చెస్టర్ బౌల్స్ ప్రకటన

అహ్మదాబాద్, నవంబర్ 17 : అమెరికా ప్రభుత్వం పి. ఎల్. 480 ఒప్పందాన్ని, భారతదేశంలో కొత్త రాజకీయ దృక్పథాన్ని రూపొందించడానికి వినియోగిస్తున్నదంటూ కొన్ని పత్రికలలో వార్తలు వచ్చాయని ఈ ఆరోపణ కేవలం "అర్థరహితమని" అమెరికా రాయబారి శ్రీ చెస్టర్ బవుల్స్ నేడు అన్నారు.

సహాయంద్వారా భారత ప్రభుత్వంపై "రాజకీయమైన ఒత్తిడిని" తీసుకొని రావాలన్నది తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని ఆయన చెప్పారు.

ఆనేకమైన ముఖ్యసమస్యలపై అమెరికా ప్రయోజనాలకు విరుద్ధమైన వైఖరులను భారతదేశం అవలంబించినదని ఆయన పేర్కొన్నారు.

నియంత్రాం సమస్యకు సంబంధించినంత వరకు, అగ్నేయాసియాకు చైనాకుంచి గల ప్రమాదంపట్ల ఆందోళన వెలిబుచ్చిన భారత నాయకు లెవరూ తనకు కన్పించ లేదని, అయితే దక్షిణ వియత్నాంలోని కమ్యూనిస్టు దేనలకు హనోయ్‌నుంచి సరఫరాలు అందకుండా చేయడానికి తాము జరుపుతున్న కృషిని కొంతమంది విమర్శించారని ఆయన తెలిపారు.

కమ్యూనిస్టు చైనా గత సెప్టెంబర్‌లో భారతదేశానికి శ్రీ ముఖం పంపినప్పుడు, ఆ శ్రీముఖాన్ని మొదటగా సమర్థించిన దేశాలలో ఉత్తరవియత్నాం ఒకటని ఆయన అన్నారు.

ఇక్కడి లస్కీ సంస్థలో ప్రసంగిస్తూ శ్రీ బవుల్స్‌పై విషయాలను పేర్కొన్నారు.

పి. ఎల్. 480 ఒప్పందంక్రింద ఆహార ధాన్యాల సరఫరాను గురించి శ్రీ బవుల్స్ ప్రస్తావిస్తూ, భారత, పాకిస్తాన్‌ల మధ్య పోరాటం తీవ్రదశలో ఉన్నప్పుడు అంటే సెప్టెంబర్ నెలలో 34 నౌకలలో 537300 మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలు భారతదేశానికి వచ్చాయని, అక్టోబర్‌లో 586000 మెట్రిక్ టన్నుల వరకు దిగుమతి అయినదని, నవంబర్‌లో కూడా అదేమొత్తం దిగుమతి అవుతున్నదని తెలిపారు. రానున్న మాసాలలో కూడా ఈ సరఫరా కొనసాగుతుందని ఆయన అన్నారు.

వెలవారిగా సరఫరా చేయాలన్న నిర్ణయాన్ని భారత్—పాక్ పోరాటం ప్రారంభం కావడానికి చాలాముందుగానే తీసుకొనడం జరిగిందని ఆయన చెప్పారు.

ఇదివరలో కుదిరిన ఒప్పందాలక్రింద భారత్‌కు అందజేసే సాంకేతిక సహాయంలో గాని, గ్రాంట్లలోగాని, అభివృద్ధి బుణాల మంజూరులోగాని ఎలాంటి అవరోధం లేదని ఆయన అన్నారు.

యుద్ధవిరమణ మిమ్మట పాక్ ఆక్రమించిన ప్రాంతాల విముక్తికి భారత్ కృతనిశ్చయం

న్యూఢిల్లీ, నవంబర్ 17 :

యుద్ధ విరమణ అమలులోకి వచ్చిన మిమ్మట రాజస్థాన్ ప్రాంతంలో పాకిస్తాన్ ఆక్రమించుకొన్న భూభాగ మంతటిని తిరిగి స్వాధీనపరచుకోవాలనే భారత దృఢ సంకల్పాన్ని ప్రధాని శాస్త్రి నేడిక్కడి పునరుద్ఘాటించారు.

రాష్ట్ర గవర్నర్ల వార్షిక సమావేశంలో ప్రసంగిస్తూ పాకిస్తాన్ తన దేశాన్ని, దుర్మార్గానికి పూనుకోమన్నా విడనాడితేనే ఈ ఉపఖండంలో శాంతి నెలకొంటుందని శ్రీ శాస్త్రి అన్నారు.

చైనావల్ల ప్రమాదము కలుగవచ్చుననే, హెచ్చరికను ధ్వనింపచేస్తూ, పాక్, చైనాలు రెండు ఒక్కుమ్మడిగా భారత్‌పై దాడి జరిపితే "వారిని తిప్పికొట్టాలని మనం దృఢసంకల్పంతో ఉన్నాము" అని శ్రీ శాస్త్రి అన్నారు.

సైనిక పరిస్థితిని సమీక్షిస్తూ, దేశ రక్షణ పాటవం సెంపుదలకై కొన్ని నివిధ చర్యలను రక్షణ మంత్రి శ్రీ చవాన్ వివరించారు.

చైనీస్ దాడి ప్రమాదాన్ని ఎదుర్కొనగల బలసంపద ఇప్పుడు మన సొంతమైనదనీ, సర్వత సీమలో పోరాటానికి ప్రత్యేకంగా ఏర్పరచిన సేనలకు సకల సాధనాలను అందుబాటులో పూర్తిగా సమకూర్చుటం జరిగిందని శ్రీ చవాన్ పేర్కొనడట్లు తెలుస్తున్నది.

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌తో లు సమావేశాన్ని ఏర్పాటుచేయాలనికి రష్యా చేస్తున్న యత్నంపట్ల చిల్లాన్ని వ్యక్తపరచిన్నూ భారత్—పాకిస్తాన్‌లు ఏ రాజకీయ తమ వివాదాలు పరిష్కరించుకొని సుహృద్భావంతో ఇరుగు, పొరుగు రాజ్యాలుగా మనుగడ సాగించవలసే ఉన్నదని ప్రధాని శ్రీ శాస్త్రి అన్నారు.

దేశంలో అహార పరిస్థితిని ప్రస్తావిస్తూ పెక్కు ప్రాంతాలలో వర్షాభావంవల్ల పరిస్థితి విషమించవచ్చునని ఆయన అన్నారు.

బంగారం బాండ్లు, రక్షణ బుణ పత్రాలు, తదితర పొదుపు పథకాలకు ప్రజా సహకారాన్ని సమీకరించవలసినదిగా గవర్నర్లకు ప్రధాని విజ్ఞప్తిచేశారు.

ఈ పథకాలు జయప్రదం కాకపోతే, ప్రభుత్వం అదనపు పన్నులు విధించటం నిజమే మార్గాంతరం ఉండదని, ప్రధాని తెలిపారు.

సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలు ఆచరించ ధైర్య, స్థైర్యాలతో ఉన్నారని శత్రు దాడికి బాగా గురి అయిన ప్రాంతాలలో సైతం ప్రజలు దృఢసంకల్పంతో తమ కార్యకలాపాలను యథావిధిగా కొనసాగించారనీ, రక్షణ మంత్రి శ్రీ చవాన్ వివరించారు. మన కర్మాగారాలు చెప్పుకోతగినటువంటి ప్రజల సహకారం ప్రశంసనీయమని శ్రీ చవాన్ అన్నారు.

సరిహద్దులో పెక్కుచోట్ల పాక్ అతిక్రమణలు

న్యూఢిల్లీ, నవంబర్ 17 : లాహౌర్ రంగంలోని బర్కీప్రాంతంలో గత సోమవారంనాడు భారత చౌకీపై పాక్‌సైనికులు లేలికరకం ఆయుధాలు, మరతుపాకులు, రెండు భారీశబ్దాలతో కాల్పులు జరిపారు.

ఇఛోగిల్‌కాల్వ పశ్చిమతీరంనుంచి పూదియారా ప్రాంతంలోని భారత స్థావరాలపై కూడా పాకిస్తానీలు కాల్పులు జరిపారు.

ఫజిల్కా, జిర్రో ప్రాంతాలలో కూడా పాకిస్తానీలు కాల్పులు జరిపినట్లు సమాచారం అందింది.

ఖాసిమ్ ప్రాంతంలో బరుచోట్ల పాకిస్తానీలు కందకాలు త్రవ్వటం, బంకర్లు నిర్మించటం కనిపించింది.

పాకిస్తానీ సైనిక నిమాణ మొకటి దోగ్రాయ్‌కి సమీపంగావున్న ప్రాంతంలోనే, శత్రువుల జెట్‌విమానం బర్కీ, హుసైనీయారా, చెడియన్ ప్రాంతాలమీదుగా చక్కరించాయి.

ఏయార్‌కోటారంగంలో పాక్ జెట్ విమానాలు వచ్చి, చుట్టుపట్ల ప్రాంతాల మీదుగా సోమవారంనాడు చక్కరించాయి.

వీలయినంత త్వరలో మునిసిపల్ ఎన్నికలు

హైదరాబాదు, నవంబర్ 17 : రాష్ట్రంలో ఎన్నికలు జరుగవలసిన 60 పురపాలక సంఘాలు సాధ్యమైనంత త్వరలో ఎన్నికలు జరిగించటమే తమ అభిప్రాయమని పురపాలక సంఘాల శాఖ మంత్రి శ్రీ చెంచురామానాయుడు యివ్వాళ పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

మొన్న అక్టోబరుకు యీ సంఘాలకు ఎన్నికలు పూర్తిగావలసి ఉన్నది. దేశంలో అత్యవసర పరిస్థితున్నట్లు యీ ఎన్నికలు ఒక ఆరు నెలల్లోపు వాయిదా వేయబడినవనీ, ఆ ఆర్డినెన్సు స్థానే ఒక బిల్లు యీ సమావేశంలో ప్రవేశ పెట్టబడగలదనీ మంత్రి చెప్పారు.

మహారాష్ట్రలో సామాన్య ఎన్నికలు జరిగే వరకు పురపాలక సంఘాల ఎన్నికలు వాయిదా వేయ తీర్మానించారనే వార్త వచ్చిందనీ, రెండేళ్ళు వాయిదా వేయటంకన్నా, వీలయినంత త్వరలో వాటిని జరపటమే మంచిదని శ్రీ చెంచురామానాయుడు పేర్కొన్నారు. ఈ విషయంలో మంత్రివర్గం ఒక నిర్ణయం చేయవలసి ఉంటుందని కూడా మంత్రి ఆయన అన్నారు.

ఆగ్నేయాసియాలో స్నేహాభివృద్ధికి కృషి

స్వరణ్ సింగ్ ప్రకటన : విదేశాంగ విధానానికి లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, నవంబరు 17 :

ఆగ్నేయాసియా దేశాలతో స్నేహ సంబంధాల అభివృద్ధికి భారత దేశం కృషిచేస్తూనే వుంటుందని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

విదేశ వ్యవహారాలపై లోకసభలో జరిగిన చర్చకు ఆయన సమాధానం చెబుతూ చైనాకు వ్యతిరేకంగా ఏదైనా సైనికకూటమిలో చేరటం వాంఛనీయం కాదని కూడ పుష్టం చేశారు.

రెండురోజుల చర్చ అనంతరం భారత ప్రభుత్వ విదేశాంగ విధానాన్ని లోక్‌సభ 123—31 వోట్లతో ఆమోదించింది.

ఖాన్‌అబ్దుల్ గఫర్‌ఖాన్ భారతదేశం సందర్శించటం తమకు అత్యంత సంతోషకరమయిన విషయమని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నప్పుడు సభ్యులు పెద్దగా హర్షధ్వనాలుచేశారు. ఫక్తూన్ స్థాన్ విషయంలో తమకార్యక్రమాల కొనసాగింపుకు అవసరమైన అవకాశాలన్నీ భారత ప్రభుత్వం ఆయనకు కలుగ జేస్తుంది.

మలేషియాతో భారతదేశానికి ఆతన్నిహిత సంబంధాలుకలవని శ్రీ స్వరణ్‌సింగ్ గమనించి నప్పుడుగూడ సభలో పెద్దపెట్టున హర్షధ్వనాలు చెలరేగాయి. కామన్వెల్త్ సభ్యత్వ విషయమై గూడ మనం త్వరపడి నిర్ణయం తీసుకోనరాదని విదేశాంగమంత్రి అన్నారు.

చైనాకు వ్యతిరేకంగా ఏదైనా సైనికకూటమిలో చేరాలనే కాంక్షను మనం తొక్కిపట్టాలి. మన దేశరక్షణ భారాన్ని మనమే మోయక తప్పదు. కష్టసమయంలో వున్నాం గాబట్టి తేలికగా లభించే పరిష్కారానికై ప్రాకులాడరాదు.

ప్రస్తుత పరిస్థితులలో ఆగ్నేయాసియా, నాటో, వార్సా మొదలయిన సైనిక కూటములన్నీ చిన్నా భిన్నాం అయ్యే సూచనలు కనపడుతున్నాయి. అయా కూటమిలోని దేశాలు ఏదో నెపంతో బయటకు వెళ్ళాలనే ప్రయత్నంలో వున్నాయి.

ఇటీవల పోరాటంలో సెంటో, సీటో సైనిక కూటముల సభ్యదేశాలు పాకిస్తాన్‌కు ఎట్టి సహాయం చేయలేదనే విషయం గమనించాలని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

—o:o—

శాసనసభ సమావేశాలు నేడే ప్రారంభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 17 : రాష్ట్ర శాసన సభ శీతాకాలపు సమావేశం నవంబర్ 18వ తేదీ సాయంత్రం 4 గంటలకు ప్రారంభ మవుతుంది. ఈ సమావేశం డిసెంబరు మొదటి వారం చివరదాకా జరుగుతుంది.

ఈ సమావేశంలో ప్రధానంగా మూడు విశ్వవిద్యాలయాల సవరణ బిల్లులు చర్చింపబడతాయి. వర్షాభావం వల్ల రాష్ట్రంలో ఏర్పడిన కొరత పరిస్థితులను కూడా సభ్యులు చర్చిస్తారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్ 1965 మార్చితో అంతమయ్యే వార్షిక నివేదికను, 1964—65 ఎకౌంటెంట్ జనరల్ ఆడిట్ రిపోర్టును రేపు సమీక్షల కాలానంతరం ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి సభవారికి సమర్పిస్తారు.

పురపాలక సంఘాల శాఖామంత్రి పురపాలక సంఘాల ఎన్నికల వాయిదా ఆర్డినెన్సు స్థానే బిల్లును ప్రవేశ పెడతారు.

రెవెన్యూ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) లూనాముల బిల్లు సమిష్టి పరిశీలన సంఘ నివేదికను సభవారికి సమర్పిస్తారు.

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా ప్రాంత) జాగర్ల (పరిహారాల మొత్తాల) రెగ్యులేషన్ సవరణబిల్లు, భారత స్థైనికుల బిల్లు రెవెన్యూ మంత్రి సభలో ప్రతిపాదిస్తారు.

ఆంధ్రప్రదేశ్ క్రిమినల్ లా బిల్లును ఆంతరంగిక మంత్రి శ్రీ మీర్ లాయక్ అలీఖాన్, పారిశ్రామిక తగవుల సవరణ బిల్లును కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి ప్రతిపాదిస్తారు.

ప్రజలు గుమిగూడే స్థలాలకు సంబంధించిన సవరణ బిల్లును పరిశీలక సంఘానికి పంపాలని ఆరోగ్యమంత్రి శ్రీ శివరామప్రసాద్ కోరుతారు.

శాసన పరిషత్ నవంబరు 19వ సమావేశమై కొచ్చిల్ సభ్యుడు కీ. శే. శ్రీ వెంకటరెడ్డి స్మృతికి సంతాప తీర్మానం చేస్తారు. విశ్వ విద్యాలయం బిల్లును ఆ నాడే చర్చకు తీసుకొంటారు.

—o:o—

ఈ నెల 19 న రోమ్‌కు శ్రీ సుబ్రహ్మణ్యం పయనం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, నవంబరు 17 : ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ సమావేశాలలో పాల్గొనేందుకు, కేంద్ర ఆహారశాఖామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ఈనెల 19 వ తేదీన రోమ్ వెళుతున్నారు.

అమెరికా వ్యవసాయశాఖామంత్రి శ్రీ జాన్ ఫ్రీమన్ కూడ, భారత్‌లో అమెరికాపై నిలకడ, అస్వస్థ స్థితికి కారణభూతమైన ప్రస్తుత గోధుమల రవాణాస్థానే, దీర్ఘకాలిక ప్రాతిపదికపై పి. ఎల్. 480 ఒప్పందం కుదుర్చుకొనేందుకు ఆయనను శ్రీ సుబ్రహ్మణ్యం ఒత్తిడి చేయగలరని తెలుస్తున్నది.

న్యూయార్క్ వస్తు మార్కెట్

న్యూయార్క్, నవంబర్ 17

ప్రారంభం ధర 26.50

ముగింపు ధర

పిజెంట్లు కావలెను

ఏజా శాలు. [illegible]
ఆర్డర్లు బుక్ చేయుటకు కావలె.
వివరములకు వ్రాయండి. Bhasin
Knitting Works, Ludhiana

ఏజంట్లు కావలయును

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్రపత్రిక, నవచిత్ర వారపత్రిక పాఠకులను వారి స్వంత బాధ్యతపై నియమించుకొనుటకు స్కూల్ పిల్లలు కావలెను

జిల్లా	జిల్లా
ఆరుగొలను	కృష్ణా
జి. కొండూరు	కృష్ణా

మేనేజరు, ఆంధ్రపత్రిక

పేరు మార్పు

ఉపాధ్యాయుడుగా పనిచేయుచూ, కొత్తపాలెం, చెరుకూరు పి. ఒ.(నయా)గ్రూపవిల్లేజ్ పురం, బాపట్ల తాలూకా, గుంటూరు జిల్లా (పెదనందిపాడు పోలీసు స్టేషను) యందు నివసించుచు 30 సంవత్సరముల వయస్సుగలిగి, కాశీ కామేశ్వరరావు కుమారుడు కాశీ నాగభూషణాచార్యులు అయిన నేను నా (నుమ్ము తండ్రి పేరును "కాశీ నాగభూషణాచారి" అని యిదిమొదలు మార్చుకొనదలచి యున్నానని అందరి ఎరుక నిమిత్తము ప్రకటిస్తున్నాను.

నేషనల్ ట్రాన్సిస్టర్

జపానులో జనగొనబడిన జేబు రేడియో. పెద్ద రేడియోలాగ పలుకును. అన్నిభాగాల గ్యారంటీ. జపాను తయారీ. [illegible] ప్రకారం ఎక్కడైనా, సంగీతం, వార్తలు వగైరా వినండి. ప్రపంచంలోని ప్రతి స్టేషను స్పానికంగా వినవచ్చు. గ్యారంటీ. వినటానికి సిద్ధంగా వుంచబడినవి. టార్చి సెల్స్‌తో పని చేయును. అనువైనది, అందమైనది. 3 సం. గ్యారంటీ. జీలక్స్ నెం. TR 45 వెల: రు. 68. వి.పి.పి. చార్జీలు రు.6/- కలిపి కేవలం రు. 7.

INDOJAP ARTS (APM-68)
Beat No. 13, Allgarh.

ఉచితము

[illegible] నల్పిన రంగులతో [illegible] కాశ్మీరు [illegible] రు. 7. పోస్టేజి [illegible] 1.85. 2 శాలువలు [illegible] 13 పోస్టేజి రు 2. [illegible] శాలువలు రు 18/- పోస్టేజి ఉచితం. 4 శాలువలు రు 24. పోస్టేజి 3—75 అదనము.

విశేషం: 4 శాలువలు కొన్న - ఒక 2 శాలువ ప్రీతి ఉత్తరీయములు. స్టాకు పరిమితము.

MAHALAXMI (SHAWL)
P.B. No. 1595 (APT), DELHI-6.

ఫారెస్టు డిపార్టుమెంటు

వేలం-నోటీసు

చిత్తూరు తూర్పు ఫారెస్టు డివిజనుకు చెందిన రిజర్వు అడవులు, అదే రిజర్వు అడవుల లోని ఖాళీ చిల్లరఫలసాయం(అడేరిజర్వులలోని సీతాఫలం తప్ప) 25—11—65 వ తేదీ సాయంత్రము 2 గంటలకు అవసరమైన అధికారి లోజనకు, చిత్తూరు తూర్పుజిల్లా ఫారెస్టు ఆఫీసరువారి ఆఫీసులో వేలం వేయబడును. వేలం నోటీసులు ఫారెస్టు ఆఫీసరు వారినుండిగాని లేక డివిజనులోని రేంజాఫీసుల నుండిగాని పొందవచ్చును. లక్ష్మీపతి,
చిత్తూరుతూర్పులటవీశాఖాధికారి, చిత్తూరు.

వ్యవసాయ విద్య

శ్రీ వెంకటేశ్వర కాలేజీఆఫ్ అగ్రికల్చర్ నెల్లూరు, పండు వెంటనే ప్రవేశించండి. కేంద్ర ప్రభుత్వమునే గుర్తించబడిన కోర్సు. ప్రభుత్వ పరీక్షలకు హాజరు కావచ్చును. ఆరవదవ వెంటనే చేరండి. కోర్సు కాల వ్యవధి 8 నెలలు మాత్రమే. త్వరిత ప్రభుత్వోద్యోగము లభిస్తుంది. SSLC. పరీక్ష మెట్రిక్యులేషన్ పరీక్ష అయినా లేక అంతకన్నా చేరవచ్చును. కొద్ది సీట్లే గలవు. ప్రాస్పెక్టస్‌కు 0—50 పైసలు,లక్షిణేషన్ ఫారమునకు రు. 3 ఎం.ఒ. పంపవలెను.29.10.65 తారీఖునకలగలుగు ప్రారంభమైన సమీక్షయందు పనుచు విద్యార్థులకు ప్రత్యేక బోధన.

The Manager, 16/112. Trunk Road, opposite Co-operative Central Bank, Nellore (A.P.)

ది ఆంధ్ర లక్ష్మీ ఇండస్ట్రియల్ కంపెనీ లి., కపులరం, (కృష్ణాజిల్లా)

రైసుమిల్లు అద్దె ప్రకటన

మా కంపెనీ తాలూకు కపులరంలో ఉన్న రైసు మిల్లును పర్కు చేసుకొనుటకు రెండు సంవత్సరములకు అనగా ది 1—12—65వ తేదీ నుంచి ది 30—11—67వ తేదీ వరకు అద్దెకు ఇవ్వబడును. కావలసినవారు ఈ క్రింద పంతకము చేసిన వారికి తమ లాభనష్టాలు తెలియ బరచిన యెడల వారు ది 20—11—1965 తేదీ దరిమిలా డైరెక్టర్లబోర్డు మీటింగు జరిపి అందులో తమకు నచ్చిన వారి లాభకరమైన బరితెదరు. వివరములు కావలసిన వారు ఈ దిగువ పంతకముచేసిన వారిని కలుసుకొనగోరెదము. బోర్డు మీటింగులో నిర్ధారణ చేసిన వారికి ది 1—12—65 తేదీనే మిల్లు స్వాధీన పరచబడును. ఇట్లు,
[సం] మానుమూరి కిషన్‌ప్రసాద్ చౌదరి, పుతరం (పోస్టు) } డైరెక్టరు.
15-11-1965 }

సహకార రంగంలో బియ్యం మిల్లులు

వాయిదా వేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్ర పత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 16: సహకార రంగంలో కొత్తగా బియ్యం మిల్లులు ఏర్పాటు చేసే ప్రతిపాదనను వాయిదా వేయవలసిందని, ఇప్పటి మిల్లులే ప్రభుత్వానికి గానుగని చేసే విషయాన్ని నిపుణుల పరిశీలనకు నివేదించాలనీ కోరుతూ, ఆంధ్ర ప్రదేశ్ బియ్యం మిల్లు యజమానుల సంఘ ప్రతినిధివర్గం రాష్ట్ర సహకారశాఖమంత్రి శ్రీ తోట రామస్వామికి సమర్పించిన వినతి పత్రంలో కోరింది.

ప్రతినిధివర్గానికి మిల్లు యజమానుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ రోశయ్య నాయకత్వం వహించారు.

విజ్ఞప్తి పత్రంలో ఇంకా ఇలా ఉంది: "సహకార రంగంలో కొత్తగా బియ్యం మిల్లులు ఏర్పాటు చేయట్లయితే ఇప్పటి మిల్లులు, వాటి క్రింద ఉన్న భారీ పెట్టుబడులు, ఈ పరిశ్రమపై ఆధారపడి ఉన్నవారు ఏమి కాను? వ్యక్తి స్వామిక రంగంలో దగ్గిన్న మిల్లులు ఉన్నప్పుడు ఈ పరిశ్రమలో భారీ పెట్టుబడులు పెట్టటం ముఖ్యంగా ప్రస్తుత అత్యవసర పరిస్థితులలో తప్పక అదికమవుతుంది.

"ఈ మిల్లులు పని చేస్తున్న తీరు ప్రభుత్వానికి సంతృప్తి పోతే, మిల్లు యజమానులకు సరహద్దైన ప్రతిఫలం చెల్లించి ప్రభుత్వం వాటిని (మిల్లులను) స్వాధీనం చేసుకోవచ్చు. అట్లాగైనపోతే, తమలో ఒక ఒప్పందానికి వచ్చి తమ ఆధ్వర్యం పని చేయవలసిందిగా మిల్లర్లను ప్రభుత్వం కోరవచ్చు. ఇందుకు మిల్లర్లు సంసిద్ధంగా ఉన్నారని మేము చెప్తున్నాం."

వచ్చే ఏడు సహకారరంగంలో మరికొన్ని బియ్యం మిల్లులను ఏర్పాటు చేసే విషయం పరిశీలన అనంతరమే నిర్ణయించటం జరుగుతుందని ప్రతినిధివర్గానికి మంత్రి హామీ ఇచ్చినట్లు శ్రీ రోశయ్య ఒక ప్రకటనలో వెల్లడించారు. అయితే 112 బియ్యం మిల్లులను నెలకొల్పే కార్యక్రమాన్ని తాము విరోధించబోమనీ, ఇందుకు సంబంధించిన నిర్ణయం ఇదివరకే తీసుకొనటం జరిగిందనీ మంత్రి చెప్పారని కూడా ఆయన తెల్పారు.

పాక్ చైనాలదాడి: రాష్ట్రపతి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

దేశాన్ను ప్రవేశ పెట్టడంలో కొన్ని రాష్ట్రాలు జాప్యంచేస్తున్నాయనీ, అయిష్టతను గురించి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రస్తావిస్తూ, పట్టణ ప్రాంతాలలో పనియోగాన్ని అదుపులో పెట్టవిధంగా గ్రామీణ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో యువకులు పట్టణాలకు వలసలు పోకుండా చేయడం, తత్ఫలితంగా ఆహార ధాన్యాల కొరత అనేది ఇతర ప్రాంతాలకు కూడా వ్యాపిస్తుందని హెచ్చరించారు.

గత ఏడాది ఆర్థిక పరిణామాల తీరు తెన్నులను గురించి రాష్ట్రపతి మాట్లాడుతూ కొన్ని సందర్భాలలో ఆ పరిణామాలు ప్రోత్సాహకరంగా ఉన్నాయన్నారు. కాని ధరల పరిస్థితి మాత్రం క్లిష్టంగానే ఉన్నదని, అంతర్జాతీయ రంగంలో లావాదేవీల పరిస్థితి విషమంగా ఉందని ఆయన చెప్పారు.

ఈ విషయం పరిస్థితి నుంచి బయటపడడం కోసమే బంగారపు బాండ్లను విక్రయించడానికి, జాతీయ రక్షణ బుణాలను సేకరించడానికి ప్రభుత్వం ఇటీవల నిర్ణయించినదని ఆయన తెలిపారు. ఈ చర్యలకు ప్రజల నుంచి ప్రోత్సాహకరమైన ఆదరణ లభించ గలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

లావాదేవీల విషయంలో భారతదేశం పరిస్థితి చాలా దుర్బలంగా ఉన్నందువల్లనూ, విదేశాల సహాయం అనిశ్చితంగా తయారైనందువల్లనూ, ఎగుమతుల ద్వారా ఎక్కువ సొమ్మును ఆర్జించడానికి తీవ్రంగా కృషి చేయాలని ఆయన చెప్పారు.

అంతేకాకుండా దిగుమతులపై ఆధారపడడాన్ని తగ్గించుకొని స్థానిక ప్రత్యామ్నాయ వనరులను అభివృద్ధి పరచుకోవాలని ఆయన సూచించారు.

జనాభా సమస్య

జనాభా సమస్యను గురించి కూడా రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ సమస్య పట్ల ఎక్కువ శ్రద్ధను తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. లేని పక్షంలో తృతీయ ప్రణాళికాంతానికి సుమారు 50 కోట్ల మంది ప్రజల భారాన్ని మోయవలసి ఉంటుందని ఆయన చెప్పారు.

స్వాతంత్ర్యం సాధించినప్పటి నుంచి మన జనాభా సంఖ్య, వ్యవసాయోత్పత్తి కన్నా, సరిక్రాంతకోత్పత్తి కన్నా, మొత్తం అభివృద్ధి రేటుకన్నా మించి పోతున్నదని ఆయన అన్నారు.

కుటుంబ నియంత్రణ అవసరతను ఆయన యిప్పుడిప్పుడే గుర్తిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలకు కూడా కుటుంబ నియంత్రణ ఉద్యమాన్ని వ్యాపింప చేయాలని లేనిదే జనాభా సమస్యను అరికట్టడమనే పోరాటంలో గెలవలేమని ఆయన చెప్పారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికను తిరిగి రూపొందించడాన్ని గురించి రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, దేశ రక్షణకు అవసరమైన వస్తువులను త్వరితగతిని సమకూర్చుకొనడం, ప్రజల ముఖ్యావసరాలను తీర్చడం, ఎగుమతుల ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా గాని ఎగుమతులను పెంపొందించడం ద్వారా గాని విదేశ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయడం, రక్షణకొమ్ముఖమైన ఈ ప్రణాళిక లక్ష్యమని వివరించారు.



నెహ్రూ జన్మదినోత్సవం సందర్భంగా మద్రాసు కార్పొరేషన్ స్టేడియంలో బాలబాలికల నృత్య ప్రదర్శనలు.

ఎరువులపై కంట్రోళ్ల తొలగింపు

దివిసీమరైతు కాంగ్రెస్ సభ సూచన

బందరు, నవంబరు 12: "ఈ ఏడాది ఎరువులు పుష్కలం లేక రైతులు అనేక బాధలకు లోనైనారని, అమోనియా బస్తా రు. 110 లకు పీకట బజారులో కొనక రైతుకు తప్పలేదని, ఈ ఎరువులపై కంట్రోళ్లు తొలగించటమే పంచవర్ష ప్రణాళిక మార్గమ"ని మొన్న అవనిగడ్డ సినిమాహాలులో జరిగిన దివిసీమ రైతు కాంగ్రెసు కార్యకర్తల సభలో శ్రీ సింహాద్రి నాంచారయ్య సూచించారు.

అధ్యక్షత వహించిన కృష్ణాజిల్లా పరిషత్ ఉపాధ్యక్షులు శ్రీ పుంజలివెంకటకృష్ణారావు ప్రసంగంలో "పిల్లనిలవరుసు భరించేసు పథకాలు ప్రభుత్వం సంజారు చేయాలని, పేదలకు బంజరు భూములు పట్టాలు ఇవ్వాలని, ప్రస్తుత పరిస్థితులలో రైతులంతా సైనికుల్లా నడిచే అధికోత్పత్తికి తోడ్పడవలసిందిగా" కోరారు.

డా. మాగంటి లాధాకృష్ణ శర్మ: భూసేకరణ ఏర్పాటు చేయాలని అధ్యక్షత వహించారు.

"రైతులకు ఎరువులు, విత్తనాలు పుష్కలంగా ప్రభుత్వం సమకూరు చేస్తే అధికోత్పత్తి పొర్యమవుతుంది" సర్వశ్రీ కె. సూరి శ్రీనివాసరావు, ఉప్పల కుటుంబయ్య లన్నారు.

ఎడుగు మొండి పంపింగ్ స్కీములు, కొత్త పేట లిఫ్టు, యిరిగేషను స్కీములు, గొల్లపాలెం, కోన, వాడపాలెం యిరిగేషను పథకాలు మంజూరుచేసి, అదనంగా 18 వేల ఎకరాలు సాగుకు ప్రభుత్వం తోడ్పడవలసినదిగా తీర్మానించారు.

పులిగడ్డ అక్విడక్టు పెంపు చేయాలని, ఎరువుల పై కంట్రోళ్లు తొలగించవలసిందిగాను ప్రభుత్వానికి ఈ సభవారు సూచించారు.

గ్రామాల్లో అధికోత్పత్తి ప్రచారం జరిపేందుకు నిర్ణయం తీసుకున్నారు.

వచ్చే సంవత్సరంలో అదనంగా 5 వేల ఎకరాలు కొత్తగా సాగులోకి వచ్చేందుకును, ప్రస్తుతం సాగయ్యే భూముల్లో అధికంగా పండించేందుకు ప్రయత్నం తీసుకున్నారు.

కార్యదర్శి శ్రీ సూర్యదేవర వెంకయ్య చౌదరి అధ్యక్షతలో సభ ముగిసింది.

—o:o—

ఉపాధ్యాయుల వేతనాలు

చెన్నారెడ్డి వివరణ

శ్రీకాకుళం, నవంబర్ 12—శ్రీకాకుళం మ్యునిసిపల్ హైస్కూలులో శ్రీకాకుళంజిల్లా ఉపాధ్యాయ పండిత పరిషన్మహా సభలు ఆంధ్ర విశ్వవిద్యాలయ తెలుగు శాఖాధిపతులు శ్రీ డాక్టర్ కె. వి. ఆర్. నరసింహంగారి అధ్యక్షతను జరిగింది.

మహాసభను ఆర్థిక శాఖా మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ప్రారంభిస్తూ శాసన మండలిలో ఉపాధ్యాయులకు ప్రాతినిధ్యము చక్కగా నున్నదనియు, వేతనాభివృద్ధి విషయములు మేము, మీ ప్రతినిధులు కలసి నిర్ణయించుటకు మనియు, భాషాభివృద్ధి కొరకై పాటుపడుచు ప్రభుత్వమునకు ప్రతినిధుల ద్వారా తగు సూచన లీయవలసినదనియు కోరారు.

శ్రీ లుకలాపు అర్జునుడును పతాకావిష్కరణము గావించిరి. అధ్యక్ష సంఘాధ్యక్షులు శ్రీ గొర్లె శ్రీరాములనాయుడు శ్రీ చెన్నారెడ్డి గారికి స్వాగత పత్రమును సమర్పిస్తూ పండితుల వేతనములు చాల తక్కువ స్థాయిలో నున్నవనియు, అవి పెంచవలసిన ఆవశ్యకత ఎంతేని కలదనియు తద్వారా భాషాభివృద్ధికి దోహదము చేయవచ్చునియు నుడివిరి.

శ్రీకాకుళం జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తినాయుడుగారిని, ప్రస్తుతాధ్యక్షులుగానున్న శ్రీ గొర్లె శ్రీరాముల నాయుడుగారిని సభవారు సన్మానించిరి. ఈ సన్మాన సమయమున శ్రీ పిలకా కృష్ణదాసు, చుక్కా కృష్ణమూర్తి, పంగుడు లక్ష్మీ నాయుడు, మిరియప్పల్లి సత్యంగార్లు స్వాగత పద్యములను సమర్పించిరి. సన్మానితు లిరువురు ఉచిత రీతిని సమాధానములనొసగిరి.

అనంతరం పండిత సమ్మేళనము జరిగినది. ఆ సభకు శ్రీ శ్రీపాద లక్ష్మీనారాయణమూర్తి అధ్యక్షత వహించిరి. శ్రీ మంగపూడి కృష్ణమూర్తి,రాపాక అప్పారావు, మిరియప్పల్లి సత్యం, చుక్కా కృష్ణమూర్తి, చిలక కృష్ణదాసు, కె. వెంకటాచార్యులు, కె. సుబ్బారాయశాస్త్రి, భూపతి నారాయణస్వామి, అదిభట్ల వెంకటరమణ, భాయలరావు, ఉద్దండ పండిత కవుల స్వీయ రచనలను వినిపించిరి. అధ్యక్షుల వారు కూడ వారి రచనలను వినిపించిరి.

భాషా విషయక చర్చ సభలో శ్రీ గంటి నరసింహశర్మ, అదిభట్ల హయగ్రీవశాస్త్రి, పి. జోగారావు, యస్. టి. రామారావుజి చార్యులుగార్లు పాల్గొనిరి.

సాయంకాలము సంఘ ఉపాధ్యక్షులగు శ్రీ మిరియప్పల్లి సత్యంగారి అధ్యక్షతను సభ జరిగి పై వత్సరమునకు మరల పూర్వ కార్యవర్గమే ఏకగ్రీవముగా వెన్నుకోబడినది.

శాసన మండలి సభ్యుడు శ్రీ యస్. టి. పి. వి. కూర్మాచార్యులు వందన సమర్పణ చేశారు.

* * క్రీడారంగం * *

హైదరాబాద్‌లో ఉబర్ కప్ బ్యాడ్మింటన్ పోటీలు

అక్టోబరు 17: ఉబర్ కప్ అంతర్జాతీయ మహిళల బ్యాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు 1966 ఫిబ్రవరి 26, 27 తేదీలలో హైదరాబాద్‌లో నిర్వహించడానికి నిర్ణయం జరిగినదని భారత్ బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఆర్. చాదా నిన్న ఇక్కడ తెలిపారు.

ఈ పోటీలలో భారత్, థాయ్‌లాండ్, జపాన్ దేశాల పాల్గొంటాయని ఆయన చెప్పారు.

ఢిల్లీలో నెహ్రూ స్మారక బ్యాడ్మింటన్ పోటీలు

న్యూఢిల్లీ, నవంబరు 17 : నెహ్రూ స్మారక బ్యాడ్మింటన్ పోటీలు నిన్న సాయంకాలం ఇక్కడ ప్రారంభమైనాయి.

పురుషుల సింగిల్స్‌లో గౌతమ్ ఠాకర్ (భారత్) ఎన్‌బ్రిట్టర్ (న్యూజిలాండ్)పై 15—8, 15—2 గేములలోనూ, సురేష్ గోయల్ (భారత్), శ్యామసుందర్ సేనాన్ (సీలోన్) 15—0,15—6 గేములలోనూ పోటీలు.

ఢిల్లీలో రష్యా, భారత్ అథ్లెటిక్ పోటీలు

ఢిల్లీలో జరుగుతున్న రష్యా, భారత్ అథ్లెటిక్ పోటీలో రెండవ రోజున నిన్న భారతీయ అథ్లెటు ఎడ్వర్డ్ సీక్వెరా 5000 మీటర్ల పరుగు పందెంలో కొత్త జాతీయ రికార్డును నెలకొల్పాడు. సీక్వెరా అయిదు వేల మీటర్ల దూరాన్ని 14 నిముషాల 28 సెకన్లలో అధిగమించాడు.

జనవరిలో మద్రాసులో క్రికెట్ పోటీ

మద్రాసు, నవంబరు 17 :మద్రాసు, హైదరాబాద్ జట్టుల మధ్య రంజీట్రోఫీ క్రికెట్ పోటీ జనవరి 1, 2, 3 తేదీలలో ఇక్కడ జరుగనుంది. ఈ పోటీ ద్వారా సమాలు అయిన సొమ్మును జాతీయ రక్షణ నిధికి సమర్పిస్తారు.

తపతీ నదిలో ఈతపోటీలు

సూరత్, నవంబర్ 16: సూరత్ మునిసిపాలిటీ తపతి నదిలో నిర్వహించిన ఈత పోటీలో 42 మంది పురుషులు ఎనిమిది మంది స్త్రీలు పాల్గొన్నారు.

పురుషులలో టాకోర్‌భాయ్ డ్యాభాయ్ నాయక్ ప్రథమంగా వచ్చారు. ఆయన 1600 మీటర్ల దూరాన్ని 13 నిముషాల 16 సెకన్లలో ఈదారు.

స్త్రీలలో కుమారి పల్లవీ రమన్‌లాల్ పటేల్ ప్రథమ స్థానంలో వచ్చింది. ఆమె 1200 మీటర్ల దూరాన్ని 10 నిముషాల 30 సెకన్లలో ఈదింది.

రోపర్స్‌కప్ ఫుట్‌బాల్ పోటీలు

బొంబాయి, నవంబర్ 16 రోపర్స్ ఫుట్‌బాల్ మొదటి రౌండ్ పోటీలో జెంషెడ్‌పూరు ఇ. ఎం. ఇ. జట్టు నిన్న ఢిల్లీ యంగ్ మెన్స్ స్పోర్ట్స్ క్లబ్ జట్టును 3—1 గోలలో ఓడించింది.

—o:o—

రాజధానిలో రక్షణనిధి సేకరణ

రామారావు బృందం ప్రదర్శనకు ప్రధాని ప్రారంభోత్సవం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 15 : దేశ రక్షణ నిధికి విరాళాలు వసూలు చేసేందుకు ఇక్కడ రెవెన్యూ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి గృహంలో ఒక సమావేశం జరిగింది. రాజధాని నగరానికి 'ఎన్. టి. రామారావు కళా ప్రదర్శనం కమిటీ' ఏర్పాటు చేయబడింది. ఈ కమిటీ రెవెన్యూ మంత్రి అధ్యక్షులు. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ శివరామప్రసాద్, హోం శాఖ మంత్రి శ్రీ మీర్ అహమ్మద్ అలీఖాన్, కార్మిక మంత్రి శ్రీ టి. వి. గురుమూర్తి, సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు ఉపాధ్యక్షులు. సిటీ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్య నారాయణ, శాసన సంబంధి ఉపాధ్యక్షులు శ్రీ ఎం. అనంతం కార్యదర్శులు. ముఖ్య నాయకులు కమిటీ సభ్యులుగా ఎన్నుకో బడ్డారు. నిధి సేకరణ తీవ్రతరం చేయటానికి ఈ కమిటీ సభలు జరుపాలి స్తుంది. ప్రస్తుత ఆలోచన ప్రకారం డిసెంబరు 11వ తారీఖున 'జాం కాలేజీ గ్రౌండ్సు'లో ఒక ప్రదర్శనం ఏర్పాటు చేస్తారు. భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఈ ప్రదర్శనానికి ప్రారంభోత్సవం చేస్తారు. ఆ రోజునే ప్రముఖ సినీ నటుల పట్టణంలో పూలేరేపుగా వెళ్లి ఇంటింట నిధి సేకరణ చేస్తారు.

—o:o—

వెనకపడ్డ వర్గాల అభివృద్ధి

రాష్ట్ర స్వతంత్ర పార్టీ ప్రత్యేక కృషి

హైదరాబాదు, నవంబరు 16 : వెనుకపడి ఉన్న జాతులు, అతితక్కువ వర్గాల సాంఘిక, ఆర్థిక విద్యాస్థాయిని పెంచుగు పరచేందుకు రాష్ట్ర స్వతంత్ర పార్టీ తీవ్రమైన ప్రయత్నం చేయుటలేదని. ఈ ఉద్యమం స్వతంత్ర పార్టీ విధానాలకు కార్యక్రమాలకు తగినట్టుగా ఉండటం వల్ల అఖిలభారత స్వతంత్ర పార్టీ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. పసాని వెనుకపడ్డ జాతుల పురోభివృద్ధికి చేయవలసిన కృషి అంతా చేసేందుకు రాష్ట్ర స్వతంత్ర పార్టీ అధ్యక్షులు శ్రీ గౌతులచ్చన్నకు అధికారం ఇచ్చారు. రాష్ట్ర పార్టీ సభ్యులందరు శ్రీ లచ్చన్నకు సహకారం యిస్తానన్నారని శ్రీ పసాని కోరారు.

విజయనగరంనాటి కుడ్యచిత్రాలు

హైదరాబాద్, నవంబరు 16: కర్నూలుజిల్లా నందికొట్కూరు తాలూకా వెంకటాద్రిపేటలో చెన్నకేశవ స్వామి దేవాలయం ముఖ మండపం కప్పుమీద నిలబడిన నంద్రాడుంగోవున్న కుడ్య చిత్రాలు కనుబడినాయి.

ఆంధ్రశాఖ డైరెక్టరు శ్రీ కె.వి. భూపాలరావు ఆదేశానుసారం కర్నూలు జిల్లాను సర్వే చేసిన శ్రీ కె. రామచంద్రమూర్తి కనిపెట్టిన ఈ చిన్న చిన్న వర్ణ చిత్రాలలో రామాయణం పాండవం లృత్యాలు వున్నాయి. ఇవి లేపాక్షి చిత్రాలను పోలివున్నాయి.

విజయనగర కాలంలోని వివిధ తీరులను తెలుసుకోవాలంటే ప్రస్తుతం హిందూకలోయిన్న వీనిని పునరుద్ధరించడం అవసరం భావిస్తున్నారు. పెద్దాం దగ్గర చాలుక్యుల ప్రారంభదశనాటి (600 ఎ. డి) పాత శివాలయం, విజయనగర వంశం నాటి అనేక కొత్త శాసనములు కూడ లభించినట్లు తెలుస్తున్నది.

భారత్ పాక్ రేవుల్లో నిర్బంధింపబడ్డ ఓడలు

విడుదలకై బిటన్ విజ్ఞప్తి

లండన్, నవంబరు 17 : భారత పాకిస్తాన్ రేవులలో నిర్బంధింపబడ్డ ఉన్నదని బ్రిటిష్ కోరుకు నిర్బంధింపబడి ఉన్నదని బ్రిటిష్ పార్లమెంటులోని కామన్వెల్త్ శాఖ సహాయ మంత్రి క్లిఫ్టన్‌బ్రౌన్ తెలియజేశారు. వీటిలో 6 సముద్రంలో ప్రయాణం చేసే నౌకలు, నదులలో ప్రయాణం చేసే పడవలు అనేకం ఉన్నట్లు ఆయన వివరించారు.

ఈ వోడల్లోని పరకులో అధిక భాగం బ్రిటన్‌కు చెందినవి. వీటిని వీలయినంత త్వరగా విడుదల చేయాలని బ్రిటిష్ ప్రభుత్వం భారత పాకిస్తాన్‌లకు తెలియజేసింది.

* * ఆకాశవాణి * *

[తెలుగులో వార్తలు :
ఉ॥ 7; మ॥ 1.50: సా॥ 7.
ఆంగ్లంలో వార్తలు: ఉ॥8; మ॥ 1.30: సా॥ 6; రా॥ 9.]

శుక్రవారం; నవంబరు 19

హైదరాబాద్ -ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.15 లలిత సంగీతం 7.20 గాంధి మార్గము 7.45 జపోర్ 8.15 సంకీర్తనం 8.30 పి. పూర్ణచంద్రరావు 11.45 పాటశాలకు.

మ. 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి 2.00 చిత్రసీమ 2.20 సుమతి ముటాట్కార్

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 లలిత సంగీతం 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 దీక్ష, ధరలు 7.30 బి వరె 9.30 ప్రాంతీయ సేన 10.00 ఖయాల్ 10.35 జనగణమన

హైదరాబాద్ -బి

(89.42 మీ)

ఉ. 6.30 ఎ వరె 8.00 వరె 11.45 ఎ వరె

మ. 12.30 ఎ వరె 2.10 గానమధు

సా. 5.30 ఎ వరె 7.30 జయభేరి 7.45 మాలతీ పద్మనాభరావు 9.30 ఎ వరె 10.00 పి. పూర్ణచంద్రరావు 10.35 జనగణమన.

విజయవాడ

(357.1 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.45 భక్తి రంజని 6.55 సూక్తి ముక్తావళి 7.20 గాంధిమార్గము 7.45 షేక్ మదీనా సాహెబ్ 8.30 హైదరాబాద్ వరె

మ. 11.45 పాటశాలకు 12.05 రాష్ట్రగానం 12.15 వార్తలు—వ్యాఖ్యలు 12.30 కార్మికుల కార్యక్రమం 1.00 వనితావాణి

సా. 5.30 స్థానిక ప్రకటనలు 5.35 హైదరాబాద్ వరె 6.05 ప్రకటింపబడును 6.25 ప్రస్తుతాంశం 6.30 గ్రామస్థుల రేడియో గోష్ఠి 7.15 విశేషాలు, ధరలు, 7.30 జయభేరి 7.45 సంగీత కచేరీ 9.30 సైనిక దినోత్సవము 10.00 షేక్ మదీనా సాహెబ్ 10.35 జనగణమన.

మద్రాస్ -ఎ

(4.16.7 మీ)

ఉ. 6.00 వందేమాతరం 6.05 వి. రామచంద్రన్ 6 45 తుదిప్పాడల్‌గల్ 7 00 వాద్య సంగీతం 7.15 త. వా. 7.30 గాంధి అంజలి 8.15 వీణ 9.45 లయ కోలం 10.00 వి. రామచంద్రన్ 10.30 వివిధ భారతి రికార్డులు

మ. 12.00 కార్మికుల కార్యక్రమం 12.30 పాటశాలకు 1.00 మాదర్‌సాచ్చి 1.40 వాద్యగోష్ఠి 1.50 గీతమంజరి 2.00 త. వా. 2.10 పాటశాలకు 2.30 వివిధ భారతి రికార్డులు

సా. 5.30 రాజలక్ష్మి నరసింహన్ 6.15 సెయిది కుంపుగల్ 6.20 గీతమంజరి 6.45 సెయిదివిళక్కం 7.00 చిత్రగానం 7.15 త. వా. 7.30 వ్యవసాయదారులకు 8.00"ఇదుం వేండుం" 8.15 సంస్కృత కార్యక్రమం 8.30 లోలకు కోరిన పాటలు 9.15 మదురై మణి అయ్యర్ 10.40 చిత్రగానం 11.00 కుమార గంధర్వ 12.00 ప్రసార సమాప్తి.

మద్రాస్ బి

(211.3 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 ఎ వరె 6.45 ఎ వరె 7.15 సంగీత మంజరి 7.30 నాదస్వరం

మ. 12.30 ఎ వరె 1.00 పాశ్చాత్య సంగీతం 2.00 మధుర గీతం 2.15 హిందూస్థానీ సంగీతం 2.45 పాటశాలకు

సా. 5.30 పాశ్చాత్య సంగీతం 6.05 ఎ వరె 6.20 స్థానిక ప్రకటనలు, 6.40 రాజలక్ష్మి నరసింహన్ 7.15 గీతమాలిక 7.30 జయభేరి 7.45 గీతమాలిక 8.15 మధుర గీతం 9.30 పాశ్చాత్య సంగీతం 10.35 జనగణమన.

కాకినాడ దుకాణాలలో బియ్యం కొరత

మెట్ట తాలూకాలలో దుర్భిక్ష స్థితి

తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు అభ్యర్థి

(స్వకీయ విలేఖరి)

కాకినాడ, నవంబరు 15: కాకినాడ నగరంలో బియ్యం కొరత ఏర్పడింది. 60 రకాల షాపులలోనూ బియ్యం పంచిపెట్టటం లేదు. ఇక్కడ వాడుకునే అన్నిరకాల బియ్యం 3000 టన్నులు బియ్యం, ఇక్కడ యున్నది స్థితి గమనించకుండానే, జిల్లా ప్రభుత్వాధికారులు విశాఖపట్నం పనులపై వెళ్లారు. ఇక్కడ బియ్యం లేని విషయం గోలపెడితే అమలాపురంనుంచి తెప్పిస్తామని పర్మిట్లు ఇచ్చారు. అమలాపురం వెడితే అక్కడ అధికారులు ఇంతవరకు పర్మిట్లు తెప్పించలేదు. ఈ పరిస్థితిని కలెక్టరుగారికి నివేదించడమైనది అని తూర్పు గోదావరి జిల్లా కాంగ్రెసు కార్యవర్గం అత్యవసర ప్రత్యేక సమావేశంలో అధ్యక్షులు శ్రీ ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు (ఎం. ఎల్. ఎ.) వెల్లడించారు.

జిల్లాలో, పట్టణాలలో ప్రభుత్వ రింకు షాపులలో నుంచి బియ్యం సక్రమంగా, సకాలంలో నిర్ణీత ధరలకు సరఫరా అయ్యే ఏర్పాట్లు తక్షణమే గావ

అమెరికాయాత్ర శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, నవంబర్ 16—అమెరికా అధ్యక్షునికి అవకాశం లభించినప్పుడే అయినప్పటికీ తన అమెరికా యాత్ర విషయంలో నిర్ణయం తీసుకోవల్సింది పూర్తిగా తానేనని, ప్రధాన మంత్రి శాస్త్రి నేడు లోక్‌సభకు స్పష్టం చేశారు.

విదేశాంగ వ్యవహారాల చర్చలో జోక్యం చేసుకుని ప్రధాని, తను వాషింగ్టన్‌కు వెళ్లగల అవకాశాలున్నాయి అనే వార్తను ప్రస్తావించారు.

కొందరు తను అమెరికా వెళ్లినట్లయితే అక్కడ తన నోరైనా పెకులుబడి పుట్టయినా గించి అనుకొని ఇప్పిందాలకు దారితీయించు తారేమోనని సందేహిస్తున్నారేమోగాని, అట్టి వారందరికీ తాను అట్టి ప్రభావాలకు లోనై పార్లమెంటులోను ఇతరత్రా మన దేశం తీసుకున్న వైఖరికి యింతమాత్రం వ్యతిరేకమైన వాటికి అంగీకరించినని హామీ యిస్తున్నానని ప్రధాని వివరించారు.

జనవరిలో శాస్త్రి వాషింగ్టన్ యాత్ర

వాషింగ్టన్, నవంబరు 17 : భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి, అధ్యక్షుడు జాన్సన్ ఆహ్వానంపై అమెరికా యాత్రకు వచ్చే తేదీని గురించి తమకు తెలియదని అమెరికా విదేశాంగ శాఖ నిన్న ప్రకటించింది.

ప్రధాని శాస్త్రి, వచ్చే జనవరిలో వాషింగ్టన్‌కు సందర్శించవచ్చునన్న పత్రికా వార్త ఎక్కడ గురించి విదేశాంగ శాఖ పత్రికా వ్యవహారాల అధికారి శ్రీ రాబర్ట్ మెక్‌లాస్కీ నిన్న విలేకరులతో మాట్లాడుతూ, శ్రీ శాస్త్రి యాత్రకు తేదీ నిర్ణయమైనదన్న విషయం తనకు తెలియదని, శ్రీ శాస్త్రికి ఆహ్వానం ఇప్పటికీ అలాగే ఉందని, ఆయన అమెరికా రావడం సంతోషదాయకం కాగలదని అన్నారు.

మాస్కో, నవంబర్ 16:రష్యా నేడు శుక్రగ్రహ పరిశోధనం నిమిత్తం మూడు 'వీనస్'ను కక్ష్యలో ప్రవేశపెట్టింది. నాలుగు రోజులలో ఈ గ్రహం కేసి రెండు రాకెట్‌లను వీనస్— 2, వీనస్— 3లను రష్యా అంతరిక్షంలో ప్రయోగించింది. వీనస్— 2 గత శుక్రవారం అంతరిక్ష కక్ష్యలో ప్రవేశ పెట్టబడ్డది.



విజయవాడ బుద్ధజయంతోత్సవం (బాలల దినోత్సవం) జరుపుకుంటున్న సందర్భంలో విజయవాడలో మాంటెస్సోరి స్కూలు బాలికలు ఏనోడ ప్రదర్శన దృశ్యం.

బంగారం బాండ్లవల్ల ప్రభుత్వానికి రాబడి

సరిపడినంత రాలేదని రాజ్యసభలో ఆర్థికశాఖ సహాయ మంత్రి అంగీకారం

న్యూఢిల్లీ, నవంబర్ 17:

గుప్తధనం లేదా బంగారం బాండ్లు, తెదితర పథకాలను ఆకర్షించేందుకు యిచ్చిన నజరానాలవల్ల ప్రభుత్వానికి తగినంత సొమ్ము రాలేదని ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ బి. ఆర్. భగత్ యినాళ రాజ్యసభలో అంగీకరించారు.

ప్రభుత్వ స్వర్ణ నియంత్రణవిధానంలో గణనీయమైన మార్పు చేయాలనే సూచనను శ్రీ భగత్ త్రోసిపుచ్చారు, ప్రభుత్వం అప్పుడే అమలులోకి తెచ్చిన పథకాలకాక కొత్తవేమీ ఉండవని ఆయన అన్నారు.

బంగారం బాండ్ల పథకంలో లోపం ఉంటే సవరించుకోవచ్చని, శ్రీ ఎం. ఎం. ధారియా ప్రశ్నకు మంత్రి బదులు చెప్పారు.

లోపాలను సవరించడమంటే స్వర్ణ నియంత్రణ చట్టాన్ని రద్దు చేయాలని అర్థం కాదని శ్రీ భగత్ స్పష్టం చేశారు. కొన్ని పథకాలకింద యిచ్చిన మినహాయింపులు మార్చి 8 వ తేదీవరకు మాత్రమే చెల్లుతాయని ఆయన వివరించారు.

వివిధ పథకాల క్రింద రాబడి గురించి ఆర్థిక శాఖ అంచనాలకు, యదార్థంగా వస్తే ఆదాయానికి మధ్య ఎక్కువ వ్యత్యాసం ఎందుకు ఉన్నదని శ్రీ పి. డి. పాండే ప్రశ్నించారు.

ఎక్కువ రాబడి రాగలదని ప్రభుత్వం ఆశించినప్పటికీ, ఈ సందర్భంలో ప్రభుత్వం నిర్దిష్టమైన లెక్కలు ఏమీ యివ్వలేదని శ్రీ భగత్ పేర్కొన్నారు. "సరిపడినంత రాలేదనేది వాస్తవం. గౌరవ సభ్యులు ఈ సందర్భంలో తన స్వంత నిశ్చయానికి రావచ్చు." అని శ్రీ భగత్ సమాధానమిచ్చారు.

పథకాలన్నీ నిష్పాక్షమయ్యాయని, ప్రజలు మంచి ప్రోత్సాహం లభించ లేదని శ్రీ టయాభాయ్ పటేల్ చేసిన విమర్శను శ్రీ భగత్ ఖండించారు.

దేశంలో లభించే బంగారం గురించి అధికార అంచనాలు లేవని శ్రీ ఎ. డి. మణి ప్రభుత్వ సమాధానమిస్తూ శ్రీ భగత్ తెలియజేశారు.

పరిశోధన సంస్థ కొన్ని అంచనాలను తయారు చేసిందని, అయితే వాటి ఆధారంగా దేశంలో నేడు లభ్యం కాగల బంగారం గురించి ఇమిత్తంగా తీర్పు చెప్పడం సాధ్యం కాదని మంత్రి వివరించారు.

స్వర్ణ నియంత్రణ మూలంగా నిరుద్యోగమైన వ్యక్తుల సంఖ్య ఎంతో తెలియదని, అయితే ఆ సంఖ్య చాలా తక్కువగా ఉండవచ్చునని ఆయన అన్నారు.

విశాఖలో ఉక్కుఫ్యాక్టరీ స్థాపనకు ఏకోన్ముఖమైన ఆంధ్ర ఎం. పి. లకు తెన్నేటి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" విలేకరి)

హైదరాబాద్, నవంబర్ 17 : అయిదవ ఉక్కుకర్మాగారానికి సంబంధించిన అధిక పక్ష పదవ్వు అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నేడు ఆంధ్రప్రదేశ్‌కుచెందిన పార్లమెంటు సభ్యులకు ఒక లేఖను వ్రాస్తూ, అయిదవ ఉక్కుకర్మాగారం విశాఖపట్నంలో స్థాపించబడడానికి ఏకోన్ముఖమైన కృషి చేయవలసిన సమయం ఆసన్నమైనదని తెలియజేశారు.

ఆంధ్ర ఎం. పి.లు ప్రధానమంత్రిదగ్గరకు రాయబారం వెళ్ళాలని ఆయన సూచించారు.

దేవుప్రాంతాలకు ఎక్కువ ప్రాముఖ్యాన్నియిచ్చే విదేశీ నిపుణుల సలహానుగురించి విశాఖపట్నంలోనే ఉక్కుకర్మాగారాన్ని నిర్మించగలమని కేంద్ర ఉక్కు, గనులశాఖమంత్రి 1963 ఆరంభంలోనే బొకారో, గౌహతి, హైదరాబాద్‌లో ప్రకటించారని ఆయన చెప్పారు.

అయితే ఆ తర్వాత ఒక సంఘాన్ని నియమించడం అది హెచ్చరికలను సిఫారసు చేయడం జరిగినట్లు తెలుస్తోందని, పిదప ఆంగ్లో—అమెరికన్ నిపుణులబృందం విశాఖపట్నాన్ని సిఫారసు చేసినదని ఆయన అన్నారు.

నిపుణుల నివేదికన్నా భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జాప్యం కావడంతో అనవసరమైన వివాదాలు తావిస్తాయనే ఉన్నదని ఆయన చెప్పారు.

అర్థికంగా చూస్తే, ఆంధ్రప్రదేశ్ బాగా వెనుకబడి వున్నదని, 1965—66 లో రాష్ట్రంలో తలసరి ఆదాయం రు. 333 వుందనగలదని భావిస్తున్నామని, మొత్తం దేశం నూదచూస్తేరూ. 368 గా వుంటుందని ఆయన తెలిపారు.

మొదటి మూడు ప్రణాళికలలో ప్రభుత్వ రంగం సంస్థలపై 2028.8 కోట్ల రూపాయలను ఖర్చుపెట్టడం జరిగిందని కాగా ఆంధ్రప్రదేశ్‌కు 51.13 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించబడినదని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యత్యాసాన్ని తొలగించడంకోసం అయిదవ ఉక్కు ఫ్యాక్టరీని ఆంధ్రలో స్థాపించవలసిన అవసరం ఎంతో వుందని ఆయన చెప్పారు.

ఈ లక్ష్య సాధనకు ఆంధ్ర ఎం. పి.లు నిర్విరామంగా కృషిచేయగలరని తాను విశ్వసిస్తున్నానని ఆయన అన్నారు.

ప్రధాన మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి ఢిల్లీ శిశు కల్యాణ్ శిబిరాన్ని సందర్శించినప్పుడు తన స్వర్ణజయంతి బహుమతిగా అందిన బంగారపు బాణాన్ని కొట్టుతున్న చిత్రం

ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

(1 వ పేజీ తరువాయి)

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నదనీ, రక్షణ వ్యవస్థను అనూహ్యాగ్రంగా, పునర్వ్యవస్థీకరిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

హోంగార్డ్ దళాలను గ్రామీణ స్వచ్ఛంద దళాలను పటిష్టం చేయడం అవసరమని ఆయన అన్నారు.

విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, అంతర్జాతీయ పరిస్థితిని సమీక్షిస్తూ భారత—పాక్ సంఘర్షణపై భద్రతామండలి చర్చలను వివరించారు.

భద్రతామండలి పరిష్కారోన్ముఖ సంస్థదానీ, శాంతిని స్థాపించవలసిందని, మాత్రమే ఆదేశించగలదనీ శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

రొడీషియాపై మండలి చర్చ

నిరవధికంగా వాయిదా

సమితి న్యూయార్క్, నవంబర్ 16—రొడీషియా విషమ స్థితిని చర్చించడానికి మండలి నేడు ఈ విషయంపై సమావేశాన్ని నిరవధికంగా వాయిదా వేసింది.

కాల్పుల అభ్యాసాలు విరమణకై భారత పాక్‌ల అంగీకారం

సమితి న్యూయార్క్, నవంబర్ 16—కాల్పుల విరమణ రేఖకు పది కిలో మీటర్ల మేర లోపుగా, కాల్పుల అభ్యాసాలు, మానివేస్తామని, భారత్, పాకిస్తాన్‌లు రెండు అంగీకరించినట్లు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ ప్రకటించారు.

చర్చలద్వారా తప్ప వియత్నాం సమస్య పరిష్కారం కాదు

సంఘర్షణలో జోక్యం ఉన్న రాజ్యాలు దిగిరావాలని సమితి కార్యదర్శి విజ్ఞప్తి

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 17.

సంప్రదింపులకు అనువైన వాతావరణం ఏర్పడేందుకుగాను వియత్నాం సంఘర్షణలో సంబంధం ఉన్న రాజ్యాలు తమతమ వైఖరులను సడలించుకుని బాగా దిగిరావడం అవసరమని సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఉ థాంట్ విజ్ఞప్తి చేశారు.

సమితి పత్రికా ప్రతినిధులు ఏర్పాటు చేసిన విందు సమావేశంలో శ్రీ థాంట్ మాట్లాడుతూ ఈ సమస్య కేవలం శాంతి యుతమైన సమాలోచనల ద్వారా మాత్రమే పరిష్కారం కాగలదన్నారు.

జెనీవా మహాసభను తిరిగి ఏర్పాటు చేసి ఆ మహాసభ నిర్ణయాలను పునరుద్ఘాటించాలని, ఇంత ఆలస్యం జరిగినా అంటే పదేళ్లు గడిచినా 1954 నాటి జెనీవా ఒప్పందాన్ని ఇప్పటికీ అమలు జరుపవచ్చని ఉథాంట్ అన్నారు.

ఉత్తర వియత్నాంతో శాంతి చర్చలు ప్రారంభించాలని ఇదివరలో సమితి కార్యదర్శి చేసిన సూచనను అమెరికా తిరస్కరించినట్లు విదేశాంగ శాఖ ధృవ పరచిన వెంటనే తిరిగి ఉథాంట్ ఈ సూచన చేయడంలో విశేషం ఉన్నదని దవుత్య వర్గాల వారు భావిస్తున్నట్లు పి. టి. ఐ. విలేకరి రాఘవన్ వ్రాస్తున్నారు.

వియత్నాం సమస్యపై క్రితం మూడు సంవత్సరాలుగా తాను చేస్తున్న సూచనలు సఫలమైనవిగా ధృవపడుతున్నదని, శాంతియుతమైన చర్చలకు ఏదో విధంగా త్వరలో ఒక మార్గం కనుగొనక పోయినట్లయితే సంఘర్షణ విస్తృతం కావడం తప్ప మరో గత్యంతరం ఉండదని థాంట్ హెచ్చరించారు.

"1964లో సాధ్యమైనది 1965 లో సాధ్యం కాక పోవచ్చు." అని థాంట్ అన్నారు. అంటే దీని అర్థం నిరుడు థాంట్ ప్రతిపాదించి అమెరికాచే తిరస్కరింపబడిన పరిష్కారమార్గం ఇక లాభం లేదని, ఏదో విధంగా అమెరికా బాగా దిగిరాక తప్పదని థాంట్ భావం అని అభిజ్ఞులు వ్యాఖ్యానం చెబుతున్నారు.

నిరుడే గనుక రాజకీయ, దవుత్య రంగాలలో సాహసించి చర్చలు తీసుకున్నట్లయితే ఆ తరువాత జరిగిన విషాద సంఘటనలు నివారితమయ్యేవి. "ఇప్పటికీ ఈ విషాద సమస్య పరిష్కారం కాగలదనే నా దృఢ నమ్మకం" అని థాంట్ అన్నారు.

నిరుడు సమితి కార్యదర్శి చేసిన సూచనం సంగతి 'లుక్' మాగజైన్‌లో ఎరిక్ సెవరైడ్ వ్రాసిన వ్యాసంలో వెల్లడి అయింది. వియత్నాంలో యుద్ధ విరమణ ప్రయత్నానికి రెండుసార్లు రాబర్ట్ మెక్నమారా అడ్డు తగిలారని అమెరికా రాయబారి అడ్లాయ్ స్టీవెన్‌సన్ చెప్పినట్లు ఈ వ్యాసకర్త పేర్కొన్నారు. అంతేకాక మెక్నమారా తనకాసంగతి ఏమీ తెలియదన్నారు. ఉథాంట్ ఈ వ్యాసంలోని అంశాల సంగతి స్పష్టంగా ప్రస్తావించలేదు గాని యీవ్యాసం సారాంశాన్ని దృష్టిలో పెట్టుకొనే మాట్లాడారని అభిజ్ఞులు అంటున్నారు.

చర్చలకు అమెరికా సిద్ధం

కమ్యూనిస్టులతో చర్చలకు ఏ క్షణంలో నైనా సిద్ధమేనని వైట్‌హౌస్ ప్రతినిధి బిల్ మోయర్స్ నిన్న చెప్పారు. సమితి ప్రధాన కార్యదర్శి శాంతియుతమైన చర్చలు జరపాలని నిరుడు ప్రతిపాదించగా అమెరికా తిరస్కరించిందనే వార్తపై వ్యాఖ్యానిస్తూ బిల్ మోయర్స్ ఈ సంగతి చెప్పారు. విశేషతగా చర్చలకు అమెరికా సిద్ధమని క్రితం ఏప్రిల్ 15 బాల్టిమార్ సభలో అధ్యక్షుడు జాన్సన్ చెప్పి ఉన్నారు. ఇప్పటికీ అమెరికా వైఖరి అదేనని మోయర్స్ అన్నారు.

సేనల ఉపసంహరణ వ్యవహారం

ప్రతినిధి ఏర్పాటుకై థాంట్ యత్నాలు

సమితి న్యూయార్క్, నవంబర్ 16—భారత—పాకిస్థాన్ సైన్యాలను ఆగస్టు 5 నాటి స్థానాలకు ఉపసంహరించే విషయంపై భారత్ పాకిస్తాన్ దేశాల ప్రతినిధులను కల్సుకుని సంప్రదించేందుకు తన తరపున ఒక ప్రతినిధిని యేర్పాటు చేయడానికి సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ ప్రస్తుతం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

ఉభయ దేశాలను సంప్రదించి, ఉ థాంట్ తన తరపున ఒక ప్రతినిధిని యేర్పాటు చేయాలని, మండలి నవంబర్ 5 వ నాటి తీర్మానంలో పేర్కొన్నది.

ఉథాంట్ చాలా దేశాల పేర్లను ఉదహరించి ఆ దేశాలలోనుంచి పరిణుగు వ్యక్తిని ప్రతినిధిగా ఎన్నుకోవచ్చునని మాచించారట.

ప్రభుత్వానికి కాశీ విశ్వవిద్యాలయం విద్యార్థుల శ్రీముఖం

వారణాసి, నవంబరు 16 : కాశీ హిందూ విశ్వవిద్యాలయం పేరులోనుంచి, 'హిందూ' అన్నమాట తొలగించాలన్న నిర్ణయంపై నవంబర్ 25 వ తేదీలోగా పునఃపరిశీలన జరపకపోయినట్లయితే, 'హిందూ' అన్న పదాన్ని అట్టిపెట్టడానికి అవసరమైన చర్యలు తీసుకునేస్వేచ్ఛ తమకు వలదని తెలియజేస్తూ, విశ్వవిద్యాలయం విద్యార్థులు ప్రభుత్వానికి శ్రీముఖం పంపారు.

విశ్వవిద్యాలయం ఆవరణ వెలుపల, పంచ్ వ్యవస్థాపకుడు పండిట్ మదనమోహన్ మాలవ్యా విగ్రహంవద్ద విద్యార్థులు నిన్న పాయింత్రం సమావేశం జరిపి, ఏకగ్రీవంగా ఆమోదించిన తీర్మానం రూపంలో పై మేరకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశానికి నగరంలోని పెక్కు యితర విద్యాసంస్థల విద్యార్థులు కూడా హాజరైనారు.

విశ్వవిద్యాలయానికి వ్యవస్థాపకుడు పెట్టిన పేరును అట్టే పెట్టడానికి ఎంతటి గొప్ప త్యాగాలైనా చేయడానికి సిద్ధమేనని విద్యార్థులు తమతం చేశారు.

కార్యాచరణ సంఘాన్ని, ఇతర సంఘాలను విద్యార్థులు ఏర్పాటు చేశారు.

కాల్పుల అభ్యాసాలు విరమణకై భారత పాక్‌ల అంగీకారం

సమితి న్యూయార్క్, నవంబర్ 16—కాల్పుల విరమణ రేఖకు పది కిలో మీటర్ల మేర లోపుగా, కాల్పుల అభ్యాసాలు, మానివేస్తామని, భారత్, పాకిస్తాన్‌లు రెండు అంగీకరించినట్లు సమితి ప్రధాన కార్యదర్శి ఉ థాంట్ ప్రకటించారు.

ఆత్మరక్షణార్థం సరిహద్దు ప్రజలకు ఆయుధ సరఫరా

లోక్‌సభలో పలువురు సభ్యుల సూచన

న్యూఢిల్లీ, నవంబరు 17 :

అత్యవసర పరిస్థితులలో సరిహద్దు ప్రాంతాలలోని ప్రజలకు ఆత్మరక్షణార్థం, ఆయుధాలు యివ్వవలసిన అగత్యం ఎంతైనా వుందని లోక్‌సభలో యివాళ ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు సూచించారు.

పంజాబ్ సరిహద్దులలోని ప్రజలకు ఉత్సాహంగా ఆయుధాలను యివ్వాలనే ప్రతిపాదనలో పురోగతి ఎంతవరకు వచ్చిందని శ్రీ వి. ఎస్. పాండే, శ్రీ జి. ఎస్. ముసాఫిర్ గారలు ప్రశ్నించారు.

ఈ వ్యవహారం చాలాకాలంగా పెండింగ్‌లో ఉందని, ఈ ప్రతిపాదన నెరవేర్చాలని ఉద్దేశించినదీ లేనిదీ విస్పష్టంగా ప్రకటించాలని శ్రీ ముసాఫిర్ కోరారు.

దేశీయాంగశాఖ ఉపమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా సమాధానమిస్తూ ఈ వ్యవహారం కొంతకాలంగా ప్రభుత్వం దృష్టిలో నలుగుతోందని చెప్పారు. సరిహద్దు ప్రాంతాలలో హోమ్‌గార్డు దళాల సంఖ్య పెంచాలని, ఈ నెలారంభంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో నిర్ణయించినట్లు ఆయన తెలియజేశారు.

పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతాలను గురించి శ్రీ మిశ్రా ప్రస్తావించి, ఈ సందర్భంలో పంజాబ్ ప్రభుత్వంవారి ఒకపథకం వుందినదని, అది పరిశీలనలో ఉందని చెప్పారు. పంజాబ్‌లోని సరిహద్దు ప్రాంతాల ప్రజలు పేలుడు ఆయుధాలను స్వాధీనంలో ఉంచుకోవడానికి లైసెన్సులు జారీచేసే విషయంలో ప్రభుత్వం ఉదారవిధానాన్ని అవలంబిస్తోందని అన్నారు.

ఇటీవల లత్యవసర పరిస్థితితో పంజాబ్‌లో పౌరులకు ఆయుధాలకు లైసెన్సులిచ్చారు.

పౌరరక్షణ పథకాల వ్యయం ఎదుర్కొనేందుకు విరివిగా ఆర్థిక సహాయంకోసం రాష్ట్రాలు కేంద్రాన్ని కోరాయని శ్రీ మిశ్రా డాక్టర్ ఎల్. ఎం. సింఘ్వీకి తెలియజేశారు.

సరిహద్దు ప్రాంతాల అభివృద్ధిగురించి శ్రీ మిశ్రా ప్రస్తావించి కొన్ని రోడ్ల నిర్మాణాన్ని ఇటీవల మంజూరు చేశామని, మరి కొన్ని పరిశీలనలో ఉన్నవని తెల్పారు.

శ్రీమతి మైమూనా సుల్తాన్ ప్రశ్నకు శ్రీ మిశ్రా లిఖిత పూర్వకంగా సమాధానమిస్తూ రాజస్థాన్‌లోని బార్మర్ రంగంలో పర్యటించి వచ్చిన పార్లమెంటు సభ్యులు రాజస్థాన్ సాయుధ పోలీసుదళానికి సైనిక శిక్షణ యివ్వాలని, లేదా ఆ దళాన్ని సైనికంలో నింపాలని సూచించిన విషయం యదార్థమేనని అన్నారు. ప్రభుత్వం ఇందులో ఏఒక్కటీ చేయదలచలేదని ఆయన అన్నారు.

రాజస్థాన్‌లోని సరిహద్దుప్రాంత ప్రజలకు కూడా ఆయుధాలను యిచ్చే విషయం ప్రభుత్వం పరిశీలిస్తున్నదా? అని ప్రశ్నించగా హోమ్‌గార్డు దళాల పథకంలో ఏర్పాటు చేసినవిధంగా తప్ప, సరిహద్దు ప్రాంతం ప్రజలకు ఆయుధాలు యిచ్చేప్రతిపాదన లేదని శ్రీ మిశ్రా వివరించారు.

ఉత్తర వియత్నాం దళాలపైసపాంబాంబుల ప్రయోగం

వందలాది కమ్యూనిస్టు సైనికుల మరణం

సైగాన్, నవంబరు 16 : అమెరికా విమాన దళం నిన్న సైగాన్‌కు 200 మైళ్ళ దూరంలో గల పర్వత ప్రాంతంపై నపాలమ్ బాంబులను ప్రయోగించడంతో వందలాది ఉత్తర వియత్నాం సైనికులు మరణించారు.

ఈ ప్రాంతంలో మూడు బెటాలియన్ల పరిమాణంలో ఉత్తర వియత్నాం సైనికులు ఉన్నారని అమెరికా ప్రతినిధి ఒకరు చెప్పారు.

రెండు రోజుల తీవ్ర పోరాటం అనంతరం ఉత్తర వియత్నాం దళాలు గతరాత్రి ఉపసంహరించుకోవడం ప్రారంభించాయని ఆ ప్రతినిధి తెలిపారు.

ఉక్కు శిరస్త్రాణాలు గల 244 మంది కమ్యూనిస్టు సైనికుల మృతదేహాలు అమెరికన్లకు దొరికాయని, ఇంకా చాలా మంది మరణించి ఉండవచ్చునని భావిస్తున్నామని ఆయన చెప్పారు.

తాజా వార్తల ప్రకారం మొత్తం 103 మంది ఉత్తర వియత్నాం సైనికులు మరణించినట్లు తెలిసింది. సైగాన్‌కు తూర్పున గల ఒక యుద్ధరంగంలో పడివున్న వియత్కాంగ్ గెరిల్లాల మృతదేహాలను కాల్చివేసేందుకు నాపాం బాంబులను ప్రయోగించబోతున్నట్లు దక్షిణ వియత్నాం సైనిక ప్రతినిధి తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు (ప్రాజెక్టు విభాగము)

శ్రీశైలము ప్రాజెక్టు వర్కులు (సివిల్)

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ, కర్నూలు జిల్లా.

టెండరు నోటీసు నెం. 23/65 - 66

ఈ దిగువ సెడ్యూలులో పేర్కొనబడిన పనులకుగాను సీలుచేసిన టెండర్లు K—2 ఫారములో శ్రీశైలము ప్రాజెక్టు పర్యవేక్షకుడు ఇంజనీరు వారికి శ్రీశైలము ప్రాజెక్టు కాలనీలో వారి కార్యాలయమునందు తేది 4—12—65 సాయంత్రం 4 గంటలకు పుచ్చుకోబడును.

వరుస నెం.	పని పేరు	ధరావత్తు	అదనపు ధరావత్తు	టెండరు ఫారముల అరిదు	కాంట్రాక్టు కాలపరిమితి
1.	సివ్యాం సిమెంటు ఫ్యాక్టరీ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకాలనీకి సిమెంటురవాణాచేయుట.	రు. 4770/—	రు. —	రు. రూ. 10—20	2 మాసములు

టెండరు ఫారములను అప్లికేషనులు సూపరింటెండింగు యింజనీరు వారి పర్సనల్ అసిస్టెంటు గారికి, శ్రీశైలం ప్రాజెక్టు కాలనీకి (కర్నూలుజిల్లా) పంపు కొనవలయును. టెండరు ఫారముల ఖరీదు మార్కాపురములోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి మీద డ్రాఫ్టుగా గాని, (లేదా) మార్కాపురంలో సబ్ ట్రెజరీ 'P. W. III- Other remittances" భాగాను శ్రీశైలము ప్రాజెక్టు వర్కుషాపు అండ్ స్టోర్సు డివిజను ఎగ్జిక్యూటివ్ యింజనీరు శ్రీశైలం ప్రాజెక్టు కాలనీ వారి పేర చెల్లించి, పైన పేర్కొన్న డ్రాఫ్టు (లేక) చలానా, చలభాస్తుతో సంపవలయును.

టెండరు ఫారములకు అప్లికేషనులు 28—11—65 తేదీ లోగా పంపుకొనవలయును.

టెండరు ఫారములు ఆఫీసు పనిచేయు కాలములో 30—11—65వ తేదీ తర్వాత ఆఫీసునందు దొరుకవు.

టెండరు ఫారముల ఖరీదు ఒక పర్యాయము చెల్లించిన పిమ్మట యెట్టి పరిస్థితుల లోను వాపసు చేయబడదు.

షరా:—శ్రీశైలము ప్రాజెక్టు చీఫ్ యింజనీరు వారిచేత రూ. 50,000/—లు సెలవడ ధరావత్తుకల కంట్రాక్టర్లు పై ధరావత్తు మొత్తములో 2/5 వంతు చెల్లించుటకు అనుమతి యివ్వడమైనది.

(సం) జె రాజారావు,

సూపరింటెండింగు యింజనీరు,

శ్రీశైలము ప్రాజెక్టు వర్కులు (సివిల్)

శ్రీశైలము ప్రాజెక్టు కాలనీ

తేది. 9—11—65

సారా

బిస్కట్లు

రుచికి సాటిలేనివి!



Asian SBC-241 C TA

కొత్తది! చారలు గల టూత్‌పేస్టు!



సిగ్నల్

క్రిమినిరోధక ఎఱ్ఱ చారలు గలది*

మీ నోరంతటినీ శుభ్రంగా వుంచుతుంది!

1 మీ పళ్లను శుభ్రపరుస్తుంది 2 మీ నోటి ఊపిరిని తాజాగా వుంచుతుంది

* ఎఱ్ఱచారల్లో హెక్సాక్లోరోఫీన్ వున్నది

క్రిమి నిరోధక ఎఱ్ఱచారలుగల సిగ్నల్ టూత్‌పేస్టు మీ నోరంతటినీ శుభ్రంగా వుంచుతుంది! ఎఱ్ఱచారలందు హెక్సాక్లోరోఫీన్ గలదు. సిగ్నల్ మీ పళ్లను శుభ్రపరుస్తుండగా.....చారలలోని హెక్సాక్లోరోఫీన్ మీ నోటి ఊపిరిని తాజాగా వుంచుతుంది. ఎందులేకనంటే హెక్సాక్లోరోఫీన్ నోటి దుర్గంధమును కలిగించే క్రిములను తక్షణం నిర్మూలించే మహత్తర పదార్థం. ఆశ్చర్యంకాదు, సిగ్నల్ మీ నోరంతటినీ పరిశుభ్రంగా వుంచుతుంది. సిగ్నల్ దుందరి ఎఱ్ఱచారలు, అదనపు సరగ తాజా నిష్పరమెంటు వంటి రుచి, పటుత్వంతోపాటు అందరికీప్రియ. నేడే సిగ్నల్ టూత్‌పేస్టును కొనండి.



...సిగ్నల్‌లో మీ పళ్లను మరియు నోటి ఊపిరిని శుభ్రపరుస్తుంది.

రిజిస్టర్డ్. SG.2A-1407L

హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ యొక్క విశిష్టమైన ఉత్పత్తి

గంటల పంచాంగం

శ్రీ విశ్వావసువాసు సం. కార్తీక శు॥ దశమి 1965 సం. నవంబరు 18 గురువారం సూర్యో ఉదయం: ప. 5—26; ఉత్తర తె. 3—58; సూర్యాస్త: సా. 12—10 మొదలు 1—40 వరకు.

1965 సం. నవంబరు 19 శుక్రవారం శ్రీ॥ విజయ: సా. 12—56; పూర్వా: తె. 2—51; సూర్యాస్త: సా. 11—59 మొదలు 1—31 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరిజినలీ యిచ్చువారిచే
పరవర యుప్రియము అని మనంబునకు దా
పొరుటకు నవి పేయుకుటకి
పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
(సుమతి శతకము)

శ్రీ విశ్వావసువాసు సం. కార్తీక శు॥ దశమి గురు వారం

చైనా, పాకిస్తాన్, భారతదేశం

చైనా, పాకిస్తాన్, భారత దేశం — ఒక విచిత్రమైన "త్రివుటి"గా తయారయినాయి. ఇందులో ఒక రెండు దేశాలు ఇంకో దేశం మీద అనగా భారత దేశం మీద విరోధం నెరపుతున్నాయి. ఈ విరోధం బహు విధాలుగా సాగుతున్నది. చైనాతో విరోధం నెరపుతున్న కొన్ని ఇతర దేశాలు భారత దేశం పాకిస్తాన్‌ల మధ్య వివాదం జగ్గర వింత్రమైన వైఖరిని అనుసరిస్తూ దురాక్రమణ దారులకు ప్రోత్సాహం కలిగే పద్ధతిలో వ్యవహరిస్తున్నవి. చైనా, భారత దేశాల మధ్య వైరాన్ని, భారత పాకిస్తాన్‌ల మధ్య వివాదాన్ని, చైనా పాకిస్తాన్‌ల మధ్య సహకారాన్ని చేసుకుని, వాసి [illegible] ఇది చైనాకు సులభ మరి ఏ ఇతర దేశానికి లాభాన్ని తెచ్చి పెట్టడం లేదు.

భారత దేశం విషయంలో తమ బాధ్యత విషయంలో పరిస్థితి ఈవిధంగా ఉండటం చూచి చైనా పాకిస్తాన్‌లు రెచ్చిపోతున్నాయి చైనా మటుకు చైనా-టిక్కెం, టిబెట్ సరిహద్దులలో ఎదురుదాడులు, సరిహద్దుల ఉల్లంఘనలు సాగిస్తూ లడఖ్ దగ్గరనిన్నైన్యా ప్రాంతంగా ఉండవలసిన సైన్యాన్ని తెచ్చి పెట్టింది ఇందుకు అర్థంకుంది ఇది పాకిస్తాన్‌కు ఒక ఎర; ఒక ఉత్సాహ కారణం; ఈసారి "నీవు భారత దేశంపై ఇంకో దాడిచేస్తే నేను అండగా ఉండగలను"ని చెప్పడం అట్లా చైనా పాకిస్తాన్‌ను రెచ్చగొట్టుతున్నది.

పాకిస్తాన్ అదేవిధంగా రెచ్చిపోతున్నది. యుద్ధవిరమణకు అంగీకరించిన అనంతరం పాకిస్తాన్ అనుసరిస్తున్న విధానం అంతా ఈ రెచ్చిపోవడానికి గుర్తుగా ఉంది. రాజస్థాన్‌లో జైసాల్మీర్ ప్రాంతంపై దాడి చేయడాన్ని మానుకుని ఉండటం, తరచు యుద్ధవిరమణ ఉల్లంఘనలకు దిగడం, ఈ జాడ్యం యోక్క లక్షణాలే. ఇప్పుడు భారత రక్షణమంత్రి ప్రకటనను అనుసరించి పాకిస్తాన్ తన సైన్యాన్నంతా రాజస్థాన్, పంజాబ్ సరిహద్దులలో మోహరించినట్లు విదితం అవుతున్నది. ఇక్కడ మనం గ్రహించి వలసింది ఏమిటంటే అటు చైనా సాగిస్తున్న దురాక్రమణ సన్నాహాలకు, ఇటు పాకిస్తాన్ సాగిస్తున్న సైన్యపు మోహరింపులకు సన్నిహిత సంబంధం ఉంటుందనిది. ?

ఈ విషయాన్ని లోక్‌సభలో ప్రధాని శ్రీ శాస్త్రి అతి స్పష్టంగా పేర్కొన్నారు. చైనా పాకిస్తాన్‌లు భారతి దేశంపై సమిష్టిగా దాడిచెయ్యడానికి సన్నాహాలు చేస్తున్నవన్న అర్థం ఇచ్చే మాటలను ఆయన ప్రయోగించారు. అటువంటి పరిస్థితి ఏర్పడితే భారత దేశం ఆ జంట దెబ్బను, ద్వంద్వ ప్రమాదాన్ని తట్టుకొనడానికి సిద్ధం కావాలని కూడా ఆయన చెప్పారు

పాకిస్తాన్‌తో వున్న వివాదాన్ని పరిష్కారం చేసుకొంటే ఈ ప్రమాదం ఏకి దేశం కాగల పరిస్థితి ఉంది. అయితే ఇప్పటి పరిస్థితులలో అది సాధ్యమా అన్నది కూడా ఆలోచించుకోవలసి ఉంది. భారత దేశం పాకిస్తాన్‌ల వివాదాలు తగాదాలు చాలా జటిలమైనవిగా ఉన్నాయి. ఈ వివాదాలలో ముఖ్యమైన కాశ్మీర్ వ్యవహారం విషయంలో అసలు తగాదా అంతా గూడుకట్టుకొని ఉంది. ఇది 18 సంవత్సరాల తగాదా. దీన్ని తన ఇష్టానికి వీలుగా పరిష్కారం చేసుకొందామని పాకిస్తాన్ ఈ 18 సంవత్సరాలలో రెండు మూడు సార్లు బలప్రయోగానికి దిగింది. ఇప్పుడుకూడా అదే యత్నంలో ఉంది ఇది అసహజమైన పరిస్థితి. సయోధ్యతో ఒక వ్యవహారాన్ని పరిష్కారంచేసుకోవడం ఒక పద్ధతి. అద్భుత ఇచ్చిపుచ్చుకోవడాలు ఉంటాయి బలప్రయోగం వల్ల ఏ సమస్యా పరిష్కారం కాదు. కాశ్మీర్ వ్యవహారం అటువంటిది. ఇది హేతు విహితంగా పరిష్కారం కావడం ఎల్లాగో ముఖ్యంగా పాకిస్తాన్ అలోచించుకోవాలి

కాని పాకిస్తాన్ అధ్యక్షుని ప్రసంగం వంకా చూస్తే, ఆ దేశం అధికారవర్గంలో హేతువాదం ఇంకా ఉదయించలేదని తోస్తున్నది. ఆయన ప్రసంగంలో బెదిరింపులు, అసంగతమైన బహు విషయాలు ఉన్నాయి అసలు ఆయన ధోరణిలో భారత దేశంతో ఉన్న సమస్యలను సయోధ్యతో సవ్యంగా పరిష్కరించుకుందామన్న పద్ధతి లో లేదు

అందువల్లనే భారత దేశం పూర్వం కిన్నా అప్రమత్తమై ఉండవలసిన అగత్యం ఏర్పడి ఉన్నది. ఎప్పుడు ఏమి జరుగుతుందో ఎప్పుడూ చెప్పలేరు ఉద్ధతులతో వ్యవహారంలో ఎప్పుడూ ఏమరి ఉండటం తగదు

—:o:—

"భారత ఉపఖండం వెళ్ళే ప్రసక్తిలేదు"

కామన్స్ సభ లో బ్రిటిష్ కామన్వెల్త్ మంత్రి ప్రకటన

లండన్, నవంబరు 16 : భారత పాకిస్తాన్ దేశాలను సందర్శించే ఉద్దేశ్యం ప్రస్తుతం తమకు లేదని నేడు బ్రిటిష్ కామన్స్ సభలో కామన్వెల్త్ శాఖ మంత్రి శ్రీ అర్థర్ బాటంలే పేర్కొన్నారు.

రాజకీయంగా తటస్థత భారత దేశం నుండి శ్రీ ఎస్. కె. పాటిల్‌ను ఫుడ్‌స్టాఫ్ నుండి శ్రీ యు. డబ్లు ఆయ్యంగారుని, రాగల కొద్ది దినములో మంత్రుల స్థాయిలో యిట్టి సమావేశాలు జరిపే అవకాశం ఉన్నదని శ్రీ బాటంలే అన్నారు.

శ్రీ బాటంలే సమాధానం ఆశాజనకంగా లేదని కన్సర్వేటివ్ సభ్యుడు శ్రీ ఫ్రాన్సిస్ పిక్స్ అంటూ పంజాబులో పోరాటం కొనసాగించినపుడు ప్రధాని చేసిన వాఖ్యానాల వలన సత్సంబంధాలు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు.

న్యూఢిల్లీ, నవంబర్ 16: ఇటీవల పాకిస్తాన్‌లో జరిగిన పోరాటంలో భారత దేశం 35 విమానాలు, 80 టాంకులు నష్టపోయిందని లోకసభలో రక్షణ మంత్రి శ్రీ చవాన్ తెలియజేశారు.

సింహావలోకనం:

నెహ్రూనిధిపట్ల ప్రజల నిరాదరణ: కారణాలు పరిశీలన

జవహర్‌లాల్ నెహ్రూ 76 వ జన్మదినోత్సవాన్ని భారత దేశం ఆయన వారసులంతరం రెండవవారి పరుపుకున్నది ఇటీవల జరిగిన సంఘటనల ఫలితంగా భారతజాలకి అస్తమించిన ఆ నాయకునిపట్ల ఆదరాభిమానాలు, కృతజ్ఞత ఇనుమడించాయి ఇట్టి తరుణంలో దేశం అయిన 76 వ జయంతిని జరుపుకున్నది.

భారత ప్రజలకు శ్రీ నెహ్రూ అంటే ఉన్నతమైన మానవతావాది ప్రజలతో సాటలేని అసాధారణంగానిలబడి ఉంటుంది. పాకిస్తాన్‌లో యుద్ధం జరగటంలో భారత ప్రజలకు శ్రీ నెహ్రూ తమకోరకు ఏంచేశారో దాని యొక్క యథార్థవైఖరిని, శ్రేష్ఠతను అన్నిటికన్నా ఎక్కువ స్పష్టంగా తెలిసివచ్చాయి అనుభవమేకదరువు, దానికి మించిందిలేదంటారు. అది ఇక్కడ సార్థకమైంది.

ప్రణాళికలద్వారా ఆర్థికాభ్యుదయాన్ని సాధించే ప్రయోగాన్ని భారత్ చేపట్టింది. ఈ ప్రయోగాన్ని ప్రవేశపెట్టినవారు నెహ్రూ అభివృద్ధి, లక్ష్యసాధనలలో మనకాళ్ళమీద మనం నిలబడాలని నొక్కివక్కాణించింది ఆయనే. అనాడుభారతప్రజలుఅయన అంటున్న దేమిటో గ్రహించుకోనైనా గ్రహించుకోలేక పోయారు. అట్టి సమయంలోనే ఆయన ఈ విషయాన్నొక్కటి చెప్పారు. ఆ మాటపైన బలమైన పరిణామానికి పునాది నిర్మించుకోవటం జరిగింది. భారత—చీన ఉపఖండాన్ని ఒకవూపువూపిన 23రోజుల యుద్ధకాలంలో భారతదేశాన్ని ప్రభావితంగా అదుకున్నదితళుపూపే. శ్రీనెహ్రూ వల్లనాతేకపోతే భారతదేశపుకక్షణ సంఘటితమై నిలబడిపోయేదా పాకిస్తాన్‌కన్నపరిమాణంలోనున్నదేశం కూడ. ఆలోచనపోటానికి పిల్లని వెరికి సుదూరాలమీద ఘోరంగా అవుపడి ఉండవలసి వచ్చేది. అంతే కాదు. శ్రీ నెహ్రూ కాశ్మీర్ ప్రజాస్వామ్యం అనే పెక్కుదనాటారు.తమజీవితాంతంఅయిన దానిని ఎంతో ప్రేమలోపాడారు. ఆ మొక్క దేశంలో వైశ్యతిష్ఠుకుని ఉండకపోతే పాకిస్తాన్ దురాక్రమణలో మనం ఎక్కడ ఉండేవాళ్ళమో?

సామాన్యప్రజలలో తొట్టిపలాడుతున్న భావానికి హుక్కమైనా, విప్లవాత్మక బుద్ధితో కూడిన పద్ధతి. సెప్టెంబరు 6వ తేదీన మనం అప్పనివిధిగా సైనిక చర్యకు దిగవలసి వచ్చింది. శ్రీ నెహ్రూ జీవించిఉంటే ఆయన ఆ చర్య తీసుకుని ఉండేవారా? అన్న ప్రశ్న అప్పుడప్పుడు వినిపిస్తున్నది. సామాన్యంగా గొణుగుతున్న భావం ఈప్రశ్నకు అర్థంలేకుండా చేస్తున్నది. శ్రీ నెహ్రూ దేశానికిచేసిన ఘనమైన సేవలను తక్కువ చేయటానికి ప్రయత్నిస్తూ కొందరు మాట్లాడటం, ముఖ్యంగా రాజధానిలోని అని కాశ పత్రాలలో, వినబడుతున్నది. ఈ మాటలకు కూడా అర్థంలేకుండా పోతున్నది.

మనమంతా నెహ్రూశకానికి బాగా దగ్గర్లో ఉన్నాం. అందువల్ల మనం దేశానికి ఆయన చేసినసేవను నిర్దుష్టంగా, నిష్పక్షంగా మదింపు వేయలేకపోవచ్చును. ఇది రాబోవు కాలంలో భవిష్యత్ చరిత్రకారుల సైపుణ్యానికి బుద్ధిమంతులకు బాగ పనిచెప్పే కార్యభారం.

ఈలోగా ఒక అంశాన్ని స్పష్టంచేయవలసి ఉన్నది. శ్రీ నెహ్రూపాలు గురించి సమకాలీనులు జరుపుతున్న చర్చల్లో శోచనీయమైన ధోరణి గోచరిస్తున్నది. కొంచెం కీ.శే. శ్రీ నెహ్రూ జీవితంలోని చివరిరెండు సంవత్సరాలలో సంభవించిన పరాజయాలు, మనస్తాపాన్ని కల్గించే విషయాలను మితిమీరి హైలైట్ చేయటానికి మొగ్గుచూపుతున్నారు. వారు ఆయన ప్రధానిగాఉన్న తొలి పదిహేను సంవత్సరాలలోపల అంతకుముందు గడిచిన నలభై సంవత్సరాలలో ఆయన సాధించిన అభివృద్ధిమైనవి, అద్భుతమైన మహాకార్యాలను చూడనట్టు వ్యవహరిస్తున్నారు. ఇతరుల విషయంలో అటు దిటుగా ఉన్నది. వీరు శ్రీ నెహ్రూ జీవితంలో ముందు సంవత్సరాలలోని విజయాలను ఇంత వింతలుచేసి హత్తాడుతున్నారు. చైనీయులు మమ్మల్ని ద్రోహంచేసిన తర్వాత గడచిన సంవత్సరాలలో మనం పడ్డ వ్యథనుగూర్చి వీరు చిత్తుకోవటం లేదు. అవి అసలు ఎప్పుడూలేనే లేనట్టు వీరు నటిస్తున్నారు. ఈ రెండు దోరణులు పరిధి మైనవి కావు. శ్రీ నెహ్రూతో మొదటి దోరణివారు ఎంతో "ఉపకారం" చేస్తున్నారో రెండవ దోరణివారుకూడా అంతే "ఉపకారాన్నే" చేస్తున్నారు.

ఈ పరిస్థితిని మరొక చిక్కుదు, తీవ్ర రూపానికితెచ్చింది.మితవాద ప్రతిపక్షాల వారిలో శ్రీ నెహ్రూను విమర్శించే రాజకీయవేత్తలు కొందరు ఉన్నారు. అంతే కాకుండా కాంగ్రెసులో కూడా శ్రీ నెహ్రూ విధానాలు నచ్చని వారు ఎప్పుడూ ఉంటూనే ఉన్నారు. శ్రీనెహ్రూ విధానాలు మధ్యయుగం నాటి సమాజంలా ఉన్న భారత సమాజాన్ని ఆధునికంగా తయారు చేయటానికి ఉద్దేశించబడిన విధానాలు. ఆయన విధానాలు వారికి నచ్చకపోవటానికి ముఖ్యంగా ఇదే కారణం. అయితే శ్రీ నెహ్రూ జీవిత కాలంలో కన్నా ఇప్పుడు వారి విమర్శలను ఎక్కువ పట్టించుకోవటానికి కారణమేమీ కనబడదు. ఇప్పుడు వారికి బలమిస్తున్న అంశం ఒకటే ఉన్నది. కొంతమంది నెహ్రూ విధానాల పట్ల చూపుతున్న మితిమీరిన శ్రద్ధ పక్షులు వారికి బలాన్ని ఇస్తున్నాయి. ఈ కొంత మంది తమకు తామే శ్రీ నెహ్రూ వారసత్వ సంపదకు వారసులుగా నియమించుకున్నవారు. ఆయన విధానాలకు లక్ష్యగా నిలబడి ఉన్నామని స్వయంగా చాటుచుంటున్నవారు.

వీరిలో అనేకమంది 'అతివాద' కాంగ్రెసు వాదులు ఉన్నారు. సమయంలోను, సమయం కానప్పుడు శ్రీ నెహ్రూవిధానాలను ఎవరో విడచి పెట్టారని అరోపిస్తూ వీరు గగ్గోలు చేస్తూ ఉంటారు. తరచు వీరి ఆరోపణలు సహేతుకంగా ఉండవు. అగమ్యాత కార్యాచరణం, హామీలు అచేత నాడాడని ఉన్న రెండు నైపుణ్యం. తరచు ఒక ప్రాంతానికి విధానాన్ని కొనసాగించుచుండేది హామీని పట్టుతులు ఒత్తిడికి లోబడి అపాయాలను, నష్టాలను లేక ప్రాధాన్యతను సైతం మార్చుకోవటంగాని అధికారుడి ఉంటుంది. అటువంటి మార్పు జరిగినప్పుడల్లా నెహ్రూ విధానాలకు ద్రోహం తలపెట్టినట్టే అవుతుంది.

నెహ్రూ స్మారకనిధికి విరాళాలు ఉదారంగా రాకుండా లక్షలాదిమందిని నొక్కి ఇతర అంశాలు గమనించవల్సిన పుర్వాలు. గాంధి స్మారక నిధికి వెచ్చించబడ్డ విరాళాలు వచ్చాయి. వాటిని ఉపయోగించిన తీరు ప్రజలకు ఆ నిధిపట్ల గౌరవం ఉత్సాహాన్ని కల్గించలేదేమో అనిపిస్తుంది. ఆ దబ్బును ఉపయోగించలేదేమో కూడా. ఈ నిధికి విరాళాలైన డబ్బులో ఎక్కువ భాగం విరుపయోగంగా పడి ఉన్నదని తెలుస్తున్నది. మహాత్ముడు పోయిన 16 సంవత్సరాలు శ్రీ నెహ్రూ పరిపాలించారు. ఈ 16 సంవత్సరాలలో అనేక స్మారక నిధులు తలెత్తాయి. ఈ నిధులన్నీ ఏమైనా పోయాయా అనుకోకతప్పదు.

నెహ్రూ స్మారకనిధిని ఉపయోగించటానికి పేరుకున్న పథకాలు, కార్యక్రమాలు అలోచనలో కూడుకున్నట్టివి కావు. ఇట్లా పెట్టబడ్డాక నెహ్రూ నిధి వైభవానికి కారణమైనవి వల్ల పైన విషయాలు కొన్ని కన్పిస్తాయి. అలా చదారి అంగా నెహ్రూ పాదాలను స్మరించిన విషయాన్నికాని, వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీ విశ్వవిద్యాలయానికి విద్యార్థుల రక్తిని లగ్గంచటానికి శ్రీ చాగ్లా చేసుకున్న విజ్ఞాపన పైన నిర్ణయాన్ని గూర్చి దాని ఉపయోగంపటం లేదు. కాని బాబు భవనాలను దేశమంతటా ఏర్పాటు చేసి పథకాన్ని పరిశీలిద్దాం. ఈ ఉద్దేశం సరియైనదిగా, అర్థవంతంగా కనబడుతున్నది. ఎందుకంటే శ్రీ నెహ్రూకు పిల్లలంటే ఎంతో యిష్టం. కనుక ప్రభుత్వం తన మామూలు ఖర్చుల్లో ఒకటిగా బాలభవనాలను ఏర్పాటు చేసింది, ఏర్పాటు చేస్తున్నది. తప్పకుండా ఒక నివారణం ఏర్పడింది. బాలభవనాల నిర్మాణానికి డబ్బు యివ్వటానికి జరులు కీ. శే. నెహ్రూకు విగ్రహాల స్థాపనకు, తదితర చైనా వ్యర్థమైన పనులకు డబ్బు పెట్టడానికి గ్రామస్థులు వెనుదీయటంలేదు. ఆ విగ్రహాల విశాలంగా పుంటున్నాయి. ఆ పనులు అకారం లేనివిగా పుంటున్నాయి.

నెహ్రూ పేరిట ఉన్నత విద్యా అకాడమీని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ అకాడమీ దేశంలో ప్రతిభావంతుల వేదాశక్తిని పెంపొందింప చేయాలని ఉద్దేశిస్తున్నది. నిజానికి ఉన్నత విద్యాసంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం తొందర చూపుతున్నప్పుడు నెహ్రూ అకాడమీని గురించి ప్రభుత్వం చెబుతున్న మాటలను ఎవరూ లీలగా పట్టించుకోలేరు. నిజానికి నిన్న నెహ్రూ ఆశయానికి కళాపిపాసమైన ప్రతిరూపంగా తయారు కావచ్చును.

నెహ్రూ అకాడమీకి రు. 5 కోట్లు విరాళం ఇస్తానని వ్యాపారవర్గం వాగ్దానం చేసింది. కాని తర్వాత ఆ సంగతిని గురించి ఇంకేమీ వినరాలేదు. అందుకు పైన చెప్పిన విషయం ఒక కారణం కావచ్చును. వ్యాపారుల ఉదాసీన వైఖరికి ఇంకన్నా బలవత్తరమైన ఇతర కారణాలు ఉండవచ్చును. అందులో ఒకటి వర్తకశ్రేష్ఠులు, పారిశ్రామిక వేత్తలు కొంత గుండికి ప్రభుత్వం యొక్క ప్రస్తుత ఆర్థిక విధానాలు నచ్చకపోవటం అని తెలుస్తున్నది. ఈ అకాడమీ నిర్మాణానికి ఒకరోజు శ్రమదానం పెయటానికి కార్మికులు అంగీకరించి ఉన్నారు. వ్యాపారవర్గం వాగ్దానం చేసిన రు. 5 కోట్లను యివ్వకపోతే కార్మికులు కూడా శ్రమదానం చేయక పోవచ్చును.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

శ్రీ ఇంద్ర మల్ హోత్రా

నిట్టు గొడవ చేయటానికి వీరు పూనుకుంటున్నారు. వీరు అనవసరంగా ఎంత గొడవ చేస్తున్నారంటే ఎవరైనా అప్పుడప్పుడు సహేతుకమైన ఆలోచనను చేసినప్పుడు కూడా అది గోలలో కలిసిపోయి మినబడకుండాపోతున్నది. ఉత్పత్తినే పిటికి, నూటికి పుని, పుని అని అరచే దోరణికి అలవాటుపడితే అటువంటి ఫలితాన్నే అప్పనివిరిగా ఎదుర్కోవలసి ఉంటుంది.

శ్రీ నెహ్రూను గురించి వ్రాయుచున్నపుడు, నెహ్రూ స్మారకనిధి సంబంధించిన అస్తవ్యస్తత అనే గూర్చి ఉదహరించకపోవటం సాధ్యంకాదు. ఉన్నతాధికార సంఘాల నిర్మాణాను నివులంగా పరిశీలించిన్నుడు మాత్రమే అనలు తప్పు ఎక్కడ ఉన్నదీ తెలుస్తుంది. కాని శోచనీయం మైన యథార్థం ఏమిటంటే నెహ్రూ స్మారక నిధి మామూళ్ళ కటుంగడు పీరుగా ఉన్నాయి. ఈ నిధికి పెద్ద మొత్తాలలో చాలా విరాళాలు వచ్చాయి. ఒక్కొక్కసారి లక్షల్లో విరాళాలు వచ్చాయి. అయినప్పటికీ ఈ నిధి పేరిట ఉన్న మొత్తం రు. 75 లక్షలన్నా ఎక్కువలేదు. పిచ్చామ్యాలు లక్షలాది మంది ఉన్నారు. వారి మధ్య చిన్న మొత్తాలను సమూలు చేయటానికి కృషి జరిగిందా? ఎక్కువ కృషి జరిగినట్టు కనిపించదు.

ఈ నిధికి విరాళాలను మామూలు చేయటానికి దేవ్యాన్ని ఉపయోగాన్ని నిర్వహించే నిమిత్తం రాష్ట్రాలు కుదిమట్టమైన ఆలోచనను సంఘాలను ఏర్పాటు చేస్తాయని అనుకున్నాం. కాని అనేక రాష్ట్రాలు వాటిని ఏర్పాటు చేయలేదేయాయి. బీహారులో స్థానిక కాంగ్రెసు సంస్థ నడుంకట్టి కార్యరంగంలోకి దూకింది. అటువంటి రాష్ట్రం బహుశా ఒక్క బీహారే కావచ్చును. ఈ బీహారు శ్రేణిని ఇంకొంగాంధిరు. 1 లక్షను నమర్పించింది. ఈ మొత్తాన్ని యిలా సమర్పించటం జరిగిందో, లేదో బీహారు కాంగ్రెసు సంస్థ నిధికి ఇంతకన్నా ఎక్కువ మొత్తాన్నే మామూలు చేసిందనుకూ వార్తలు ప్రచారం కావటం ప్రారంభమైనాయి. మామూలు చేసిన మొత్తంలో ఒక లక్షను మాత్రమే నెహ్రూ స్మారకనిధికి. యిస్తామని తాము ముందుగానే ప్రకటించి ఉన్నామని బీహారు నాయకులు వివరించారు. మిగతా సొమ్మును కాంగ్రెసుపార్టీ నిధులకు ఉద్దేశించామన్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రులు ఢిల్లీలో సమావేశమైనప్పుడు నెహ్రూ స్మారకనిధి, కాంగ్రెస్ పార్టీ నిధులను కలగపులగం చేసి పరిస్థితిని, పద్ధతిని అరికట్టడానికి ప్రయత్నం జరిగింది. ఆ సమావేశంలో డాక్టర్ జకీర్ హుస్సేన్, శ్రీ శాస్త్రి కూడా నెహ్రూ స్మారకనిధికి విరాళాలను మామూలు చేయటానికి ఎక్కువగా కృషి చేయాలని కోరుతూ రాష్ట్రాలను ముందుకు నెట్టడానికి ప్రయత్నించారు. ఈ విరాళాల విషయంలో రాష్ట్రం ఎంత మామూలు చేయాలో కూడా నిర్ణయించారు. ముఖ్యమంత్రుల సమావేశం చేసిన నిర్ణయాల ప్రకారం రాష్ట్రాలు జరుపుకోలేపోయాయంటే, ఆ రాష్ట్రాలను నిందించటమైన పనిలేదు. ఎందుకంటే ముఖ్యమంత్రుల సమావేశం నెమ్మదిగా 5 వ తేదీ రాత్రి జరిగింది. పరుసటి ఉదయమే యుద్ధం ప్రారంభమైనది.

నెహ్రూ స్మారకనిధి పట్ల తిరిగి ఆసక్తిని కల్గించటం సులభమన్నా భ్రమపడు పనిలేదు. ఇట్లా పెట్టబడ్డాక నెహ్రూ నిధి వైభవానికి కారణమైన వల్ల పైన విషయాలు కొన్ని కన్పిస్తాయి. అలా చదారి అంగా నెహ్రూ పాదాలను స్మరించిన విషయాన్నికాని, వ్యక్తిగతంగా జవహర్‌లాల్ నెహ్రూ పేరిట ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి ఢిల్లీ విశ్వవిద్యాలయానికి విద్యార్థుల రక్తిని లగ్గంచటానికి శ్రీ చాగ్లా చేసుకున్న విజ్ఞాపన పైన నిర్ణయాన్ని గూర్చి దాని ఉపయోగంపటం లేదు. కాని బాబు భవనాలను దేశమంతటా ఏర్పాటు చేసి పథకాన్ని పరిశీలిద్దాం. ఈ ఉద్దేశం సరియైనదిగా, అర్థవంతంగా కనబడుతున్నది. ఎందుకంటే శ్రీ నెహ్రూకు పిల్లలంటే ఎంతో యిష్టం. కనుక ప్రభుత్వం తన మామూలు ఖర్చుల్లో ఒకటిగా బాలభవనాలను ఏర్పాటు చేసింది, ఏర్పాటు చేస్తున్నది. తప్పకుండా ఒక నివారణం ఏర్పడింది. బాలభవనాల నిర్మాణానికి డబ్బు యివ్వటానికి జరులు కీ. శే. నెహ్రూకు విగ్రహాల స్థాపనకు, తదితర చైనా వ్యర్థమైన పనులకు డబ్బు పెట్టడానికి గ్రామస్థులు వెనుదీయటంలేదు. ఆ విగ్రహాల విశాలంగా పుంటున్నాయి. ఆ పనులు ఆకారం లేనివిగా పుంటున్నాయి.

నెహ్రూ పేరిట ఉన్నత విద్యా అకాడమీని ఏర్పాటు చేయటానికి ప్రభుత్వం సంకల్పించింది. ఈ అకాడమీ దేశంలో ప్రతిభావంతుల వేదాశక్తిని పెంపొందింప చేయాలని ఉద్దేశిస్తున్నది. నిజానికి ఉన్నత విద్యాసంస్థ ఏర్పాటుకు ప్రభుత్వం తొందర చూపుతున్నప్పుడు నెహ్రూ అకాడమీని గురించి ప్రభుత్వం చెబుతున్న మాటలను ఎవరూ లీలగా పట్టించుకోలేరు. నిజానికి నిన్న నెహ్రూ ఆశయానికి కళాపిపాసమైన ప్రతిరూపంగా తయారు కావచ్చును.

నెహ్రూ అకాడమీకి రు. 5 కోట్లు విరాళం ఇస్తానని వ్యాపారవర్గం వాగ్దానం చేసింది. కాని తర్వాత ఆ సంగతిని గురించి ఇంకేమీ వినరాలేదు. అందుకు పైన చెప్పిన విషయం ఒక కారణం కావచ్చును. వ్యాపారుల ఉదాసీన వైఖరికి ఇంకన్నా బలవత్తరమైన ఇతర కారణాలు ఉండవచ్చును. అందులో ఒకటి వర్తకశ్రేష్ఠులు, పారిశ్రామిక వేత్తలు కొంత గుండికి ప్రభుత్వం యొక్క ప్రస్తుత ఆర్థిక విధానాలు నచ్చకపోవటం అని తెలుస్తున్నది. ఈ అకాడమీ నిర్మాణానికి ఒకరోజు శ్రమదానం పెయటానికి కార్మికులు అంగీకరించి ఉన్నారు. వ్యాపారవర్గం వాగ్దానం చేసిన రు. 5 కోట్లను యివ్వకపోతే కార్మికులు కూడా శ్రమదానం చేయక పోవచ్చును.

—స్టేట్స్‌మన్ సౌజన్యంతో]

** దినఫలం **

మాఘమాసమాసంలు నవంబరు 18 గురువారం మంచిది. 19 శుక్రవారం మధ్యాహ్నం 12—49 గంటలవరకు తదుపరి మంచిదికాదు. నక్షత్రం మంచిది. ప్రయాణాలు నవంబరు 18 గురువారం తదితరమంచిది నక్షత్రం సామాన్యం (మాఘాగం మంచిది.) 19 శుక్రవారం మధ్యాహ్నం 12—49 గంటల వరకు రద్దుచేయటం. తరువాత మంచిదికాదు. నక్షత్రం మంచిది (అమృతయోగం మంచిది) (నక్షత్రమును, యుగ్మహోరాత్రమును గమనించవలెను.)

జ్యోతిషంలం నవంబరు 18—వృత్తి వ్యాపారాల్లో అదాయం పెరిగినా, దానికి తగినట్లుగా వ్యయం కూడా పెరగడంవలన మీరు ఈ సంవత్సరం అదనంగా సాధించినది యేమీ లేదనే పడుతుంది. మీకు ప్రయోజనం చేసే వ్యాపారం కంటే భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఉద్యోగంలో పెద్దమార్పులు నిమిత్తం ప్రయత్నం చేయడానికి ఇది మనుకూలం కాదు. సంవత్సరం మధ్యలో మీ రాలాలు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబం రాలాలు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ఆరోగ్యం బాగా ఉంటుంది. కుటుంబ సంతోషం భిన్నంగా ఉంటుంది. అలంకార వస్తువులు కొంటారు. విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు.

18 11. 1965 గురువారం

శ్రీ శ్రీ సం. 1887 కార్తీకమాసం 27

మేషం

మీ జీవిత మలుపు మలుపుగానే నెరవేరే తాయి గాని ఇతరుల నిమిత్తం శ్రమ పొందవలసి వస్తుంది. కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. దైవకార్యాలు నెరవేరుతాయి. అశ్వనీ నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

వృషభం

వృత్తి వ్యాపారాల్లో ఇతరులకు యేవో కారణాలవల్ల ఆగిపోయిన వ్యవహారాలను ఇప్పుడు లాభదాయకంగా పూర్తి చేయగలరు. విద్యార్థులు వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. కృత్తిక నక్షత్ర జాతకులకు మాత్రం అంత అనుకూలంగా ఉండదు.

మిథునం

వృత్తి వ్యాపారాల్లో అదాయంకంటే హద్దు పుడి అధికంగా ఉంటుంది. రావలసిన డబ్బు వసులయినకి అందకపోవడంవలన యిబ్బందికి గురికాగలరు. ప్రయాణాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ఆర్ద్ర నక్షత్ర జాతకులు జాగ్రత్తగా వ్యవహరించడం చాలా అవసరం.

కర్కాటకం

భారీ యెత్తున చేసే వ్యాపారాల్లో మీ అభిప్రాయాలకు తగిన అవకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. సోదరులతో కూడిన వ్యవహారాలు సుళువుగా లాభిస్తాయి. ఆశ్లేష నక్షత్ర జాతకులకు మిగిలినవారికంటే బాగా ఉంటుంది.

సింహం

అర్థిక వ్యవహారాల్లో అనుకూలమైన సంవత్సరం తిప్పదానికే సరిపోయింది. మరల సంవత్సరం అంతా వంట వచ్చే వరకు నాములు, అప్పులతో బ్రతకవలసినదే. ఈ సంవత్సరం చేతికి వచ్చే వంట యేమీ లేక పోవడంవలన అప్పులు గూడా పుట్టడం లేదు. రైతుల స్థితి యీ విధంగా యుంటే రైతుకూలీల స్థితి ఎంతదయనీయంగా ఉంటుందో వేరుగా వ్రాయవలసిన పని లేదు. ఈ విషమ పరిస్థితులనెదుర్కొనుటకు కరువు పనుల ప్రారంభించి అదుకోవలసిన అవసరం ప్రభుత్వం బాధ్యతలయి యున్నది. వాల్గు మూడు గ్రామములను కలిసి చాక డిపోలు ఏర్పాటు చేయడం, కిస్తు రివిషన్‌లు ఉదారంగా యివ్వవలసిన అవసరం ఎంతయోయున్నదని మనవి చేయుచున్నాను.

(తిరుపూరు. పేట బాబయ్య (ఎం. ఎల్. ఎ.)

x x x

దేవాలయాల సమగ్ర చట్టం: ఈనాందారుల హక్కులు

అర్యా,

ఆంధ్రప్రదేశ్ (తెలంగాణా—ఆంధ్రా) కు వర్తించే సమగ్ర దేవాలయాల బిల్లు నొకటి మన ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించి దానిని బాయింటు సెలెక్టు కమిటీ పరిశీలనకు పంపింది. ఈ బిల్లు స్వరూప స్వభావములు ఈనాందారుల హక్కులకు అస్తులకు ఘోర ప్రమాదం తెచ్చి పెట్టనున్నది. ఈ బిల్లువల్ల ఈనాందారులు చిరకాలముగా అనుభవించు అస్తులకు, హక్కులకు వస్తి చెప్పి ఘోర అన్యాయం జరుగగలదు. (ఈ బిల్

రాష్ట్ర వార్తలు

యువకులు సైనికులై చేరాలి

హవల్దార్ పోతరాజు విజ్ఞప్తి: పిడుగురాళ్ళ సమితిలో పర్యటన

పిడుగురాళ్ల, నవంబరు 12 : దేశ రక్షణలో యువకుల బాధ్యత అధికంగా ఉన్నదనీ, వీరంతా స్వైన్యంలో చేరాలనీ హవల్దార్ శ్రీ పోతరాజు విజ్ఞప్తి చేశారు.

ఇక్కడ ఇటీవల జరిగిన బహిరంగ సభలో శ్రీ పోతరాజు మాట్లాడుతూ, జమ్మూ రంగంలో తాము నహించిన పాత్రను గురించి వివరించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ బొజ్జా ఆదినారాయణరావు, శాసనసభ్యుడు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు, రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ శ్రీ కె. విశ్వనాథం, హవల్దార్ శ్రీ పోతరాజు యిటీలం పిడుగురాళ్ల పంచాయతీ సమితి గ్రామాలలో పర్యటించారు.

సమితి అధ్యక్షుడు శ్రీ నందేల ఆంజనేయులురెడ్డి, వీరికి దాచేపల్లిలో స్వాగతం ఇచ్చారు. దాచేపల్లిలో ఊరేగింపు, బహిరంగ సభ జరిగాయి. శ్రీ పోతరాజు యుద్ధ రంగంలో తాము నిర్వహించిన పాత్రను వివరించారు. శ్రీ పోతరాజుకు వైశ్యసంఘం తరపున మువర్ణ పతకాన్ని బహూకరించారు. సర్పంచ్ శ్రీ కసుమర్తిపూడి వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

తుమ్మచెరువు, బ్రాహ్మణపల్లి గ్రామ సభలు శ్రీ పోతరాజును దారిలో ఆపి సత్కరించారు.

పిడుగురాళ్లవద్ద శ్రీ పోతరాజుకు పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ నందేల ఆంజనేయులురెడ్డి, గ్రామ సర్పంచి శ్రీ మోటుమర్రి నోపయ్య స్వాగతం ఇచ్చారు. శ్రీ పోతరాజును ఊరేగింపుతో సభావేదిక వద్దకు తీసుకువచ్చారు. పిడుగురాళ్ల గ్రామ పంచాయతీ, వివిధ సంస్థలు, పౌరులు శ్రీ పోతరాజుకు పూలమాలలు వేసి, గౌరవించారు. ఈ సభలో మొత్తం రు. 1022.37 రక్షణనిధి వసూలయింది. దీనిలో రు. 500 లను స్థానిక పరిషత్ హైస్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇచ్చారు.

పల్నాడు తాలూకా బ్రాహ్మణపల్లికి శ్రీ పోతరాజు వచ్చిన సందర్భంగా జరిగిన సభలో రు. 31 రక్షణనిధి వసూలయింది.

శ్రీ పోతరాజు సాంతభర్చులకుగాను బ్రాహ్మణపల్లి, పిడుగురాళ్లలో జరిగిన సభలలో రు. 61 యిచ్చారు.

రక్షణనిధికి పోతరాజు విరాళం

రక్షణనిధికి హవల్దార్ శ్రీ పోతరాజు రు. 25 యిచ్చారు. గుంటూరులోని [illegible] యిచ్చారు. మంగళగిరి బ్లాక్‌డెవలప్‌మెంట్ ఆఫీసరుద్వారా రు. 2414 వసూలయింది.

దేశరక్షణ పట్ల కాంగ్రెస్ వైఖరి

శ్రీకాకుళంజిల్లా స్వతంత్రపార్టీ నిశిత విమర్శ

శ్రీకాకుళం, నవంబరు 11 : శ్రీకాకుళం జిల్లా స్వతంత్రపార్టీ సర్వప్రతినిధి సమావేశం కార్యకర్తల సభ ఈ నెల ఆరవ తేదీ సోంపేటలో సోమేశ్వరస్వామి దేవాలయంలో జరిగింది. శ్రీయుతులు గౌతు లచ్చన్న, టి. సత్యనారాయణ, పి. పుండరీకాక్షవారి, ఆర్. సత్యనారాయణ, వి. వుసింపాదర మొదలుగాగల నాయకులు, జిల్లా అంతటినుంచి 300 మంది ప్రతినిధులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

పాకిస్తానీ దురాక్రమణదారులను విజయవంతంగా గెంటివేసినందుకు భారతీయ సైనికాధికారులను, సైనికులను అభినందిస్తూ ఒక తీర్మానాన్ని ఆమోదించారు.

కాంగ్రెసుపార్టీ కాంగ్రెసు ప్రభుత్వం దేశరక్షణను తమ సొంత విషయంగా పరిగణిస్తున్నందుకు ఈ సమావేశం విమర్శించింది. దేశరక్షణ అన్ని పార్టీలకు, ప్రజలందరకు సంబంధించినదని, కాని కాంగ్రెసుపార్టీ మాత్రం దానిని (దేశరక్షణను) తమ సొంత వ్యవహారంగా పరిగణిస్తోందని సమావేశం పేర్కొన్నది. దేశరక్షణలో అవసరులు బహిరంగ సైనికులకు సమావేశం తన బాధ్యతను అర్పించింది.

శ్రీ కోమారి కృష్ణారావు కాలధర్మం

కొవ్వూరు, నవంబరు 12 : ప్రముఖ వ్యక్తి, కాంగ్రెసువాది కోమారి కృష్ణారావు గారు లక్ష్మీనాలుగు పదుగురు 66వ ఏట వారి స్వగ్రామంలో స్వర్గస్థులైరి. వారు పట్టణగ్రామంలో బోర్డుగా కాంగ్రెసు పాలన ప్రారంభంలో (1938) ఉపాధ్యక్షులుగా ఎన్నికైరి. సుమారు ఒక లక్ష రూపాయలు వెచ్చించి కొవ్వూరులో మెహర్‌స్టాన్ (మెహబూబాగుడి) నిర్మించారు. వారికి కోఆపరేటివ్ స్టోర్సు అధ్యక్షులుగాను, సహకార సంస్థలలోను సంబంధం ఉంది.

విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు సభ

విజయవాడ, నవంబరు 14—విజయవాడ కోఆపరేటివ్ సెంట్రల్ స్టోర్సు డైరెక్టర్ల బోర్డు (మేనేజింగ్ కమిటీ) ఈ సెప్టెంబరు 30 వ సమావేశమై, డిసెంబరు 14 వ తేదీ ఉదయం 9.00 గంటలకు గవర్నరుపేట జైహింద్ టాకీస్ హాలులో సర్వసభ్య సమావేశం జరిపి కొత్త డైరెక్టర్ల బోర్డు ఎన్నిక జరపాలని తీర్మానించారు.

ఆహార ధాన్యాల దొంగ వ్యాపారం

తనిఖీ సిబ్బంది హెచ్చింపు

శ్రీకాకుళం, నవంబరు 11 : "ఆహార ధాన్యాల విషయంలో దొంగవ్యాపారాన్ని అరికట్టడానికి దొంగవ్యాపారంచేసే వాళ్లపీద దేశరక్షణ నిబంధనలక్రింద కఠిన చర్యలు తీసుకొనటానికి తనిఖీ సిబ్బందిని ఎక్కువ చేశామని, ప్రస్తుత ధాన్య లెవీ సేకరణ వ్యాపారస్తులకు ఒక అవకాశం మాత్రమేనని వ్యాపారస్తులు కనుక ప్రభుత్వంతో సహకరించకపోతే వ్యాపార ధాన్యాల వ్యాపారాన్నంతా ప్రభుత్వం హస్తగతం చేసుకోటానికి వెనుకాడదు" అని ఇక్కడ ఆహార, వ్యవసాయ శాఖమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి శ్రీకాకుళం జిల్లా బియ్యం మిల్లుల, ఆహారధాన్యాల వర్తకుల ప్రతినిధులను హెచ్చరించారు.

ఈ ప్రతినిధులు లోకసభ సభ్యులు శ్రీ బి. రాజగోపాలరావు అధ్యక్షతన మంత్రి సుబ్బారెడ్డికి రాయబారంగా వెళ్లి ఒక వినతిపత్రం సమర్పించారు. అర్థికమంత్రి శ్రీ ఎం. చెన్నారెడ్డి 'ఫుడ్ కార్పొరేషన్' ప్రాంతీయ మేనేజరు, హైదరాబాద్, శ్రీ కె. నటరాజన్ కూడా హాజరైనారు. ఈ నివేదికలో ఆహార ధాన్యాల వ్యాపారానికి సంబంధించి, ఈ బియ్యం మిల్లులలో క్రమబద్ధం చేసే విధానం గురించి అంశాలను వివరించారు. ఇంతవరకు పరిష్కారం కాకుండా ఉన్న రవాణా చార్జీలు ధాన్యం లెవీ మొదలైన విషయాలు అందులో పేర్కొన్నారు. ధరల జాబితాలో శ్రీకాకుళంజిల్లాలో ఎండించే ధాన్యం రకాలనుకూడ చేర్చటానికి మంత్రి లంగీకరించారు.

ఎన్. టి. రామారావు దేశరక్షణ నిధి సేకరణ సంఘం

కృష్ణాజిల్లా సంఘసభ్యులు

విజయవాడ, నవంబరు 16 : శ్రీ ఎన్. టి. రామారావు దేశ రక్షణ నిధి వసూలు చేసేందుకు కృష్ణా జిల్లాలో విస్తృత ప్రాతిపదిక మీద 70 మంది ప్రముఖులతో కూడిన నిధి సేకరణ సంఘాన్ని సంఘ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు ఈ రోజు సాయంత్రం ఇక్కడ జిల్లా పరిషత్ అతిథి గృహంలో జరిగిన సభలో ప్రకటించారు. జిల్లా కలెక్టరు శ్రీ జయకర్, పి. జాన్‌సన్ కూడ ఈ సభకు హాజరైనారు.

ఈ నిధి సేకరణ సంఘానికి జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షులుగను, శ్రీ ఎం. రామకృష్ణారావు కార్యదర్శిగను, శ్రీ సుంకర కనకరావు సహాయ కార్యదర్శిగను [illegible] సంఘ సభ్యులో రాష్ట్ర మంత్రులు శ్రీయుతులు శిరామ ప్రసాద్ ఎం. ఆర్. ఆప్పారావు, శాసన మండలి అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యతోపాటు జిల్లాలోని మిగత శాసన సభ్యులు, కేంద్ర మంత్రి డాక్టర్ కె. ఎల్. రావుతోపాటు జిల్లాలోని మిగతా పార్లమెంటు సభ్యులు, జిల్లాలోని పంచాయతీ సమితి అధ్యక్షులు ఉన్నారు. గుడివాడ ప్రతినిధులుగా శ్రీయుతులు కాజ వెంకట్రామయ్య, కోగంటి రాజబాబయ్య, ఎర్నేని వెంకటేశ్వరరావు, పి. శేషాద్రి మొదలగువారున్నారు.

విజయవాడ ప్రతినిధులుగా శ్రీయుతులు జి. వెంకట శంభుప్రసాద్, జి. వెంకట రాధాకృష్ణ, నాగ్ల వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రాజగోపాలరావు, నీలంరాజు వెంకటశేషయ్య, చెరుకూరి పూర్ణచంద్రరావు, డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, జి. ఎస్. రాజు, ఖుద్దూస్, కాకరపర్తి భావనారాయణ, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కాకర్ల వెంకటేశ్వరరావు, జి. కనకరాజు, పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, పి. భోజారావు, జి. సుధాదేవి, బి. వి. రామారావు, తుర్లపాటి కుటుంబరావు, అనుమోలు శేషగిరిరావు మొదలగువారున్నారు. డిసెంబరు మొదటి వారంలో ఈ బృందం ప్రదర్శన ఇక్కడ జరుగుతుంది. మచిలీపట్టణంలో ఏర్పాటు విషయం 18 వ తారీఖు అక్కడ జరిగే సమావేశంలో నిర్ణయించవలుకుంటుంది. వంద రూపాయలు, యభై రూపాయలు, పాతిక రూపాయలు టికెట్లుపట్టు అమ్మకం ద్వారా నిధి సేకరణ జరుగుతుంది.

సీతానగరం శ్రీరామకృష్ణ విద్యాలయానికి రు 31 000 లు

విరాళం : తాడేపల్లి పంచాయితీ తీర్మానం

విజయవాడ, నవంబర్ : శ్రీరామకృష్ణ సమితి, విజయవాడ, వారు సీతానగరంలోని అన్నపూర్ణ విద్యా ప్రదేశ్‌లో నిర్వహిస్తున్న శ్రీరామకృష్ణ విద్యాలయ వసతి గృహ పాఠశాల భవన నిర్మాణానికి తాడేపల్లి పంచాయితీవారు రు 31,000లు విరాళం యిస్తూ తీర్మానించారు. కేంద్ర ప్రభుత్వ నీటి పారుదల విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి డా. కె. ఎల్. రావు యిటీవల యీ పాఠశాలను దర్శించినప్పుడు జరిగిన సభలో ఆ తీర్మానాన్ని ప్రకటించారు. ఈ సభకు డా. టి. వి. ఎస్. చలపతిరావు (ఎం. ఎల్. ఎ.) అధ్యక్షత వహించారు.

డా. రావు తమ ప్రసంగంలో శ్రీరామకృష్ణ పరమహంస వారి ఆదర్శాలతో నిర్వహింప బడుతున్న యీ సంస్థ అభివృద్ధికి 10 లక్షల రూపాయిలు అవసరమని అందుకు ప్రజలు విరివిగా విరాళాలు యివ్వాలని సూచించారు.

డా. టి. వి. ఎస్. చలపతిరావు విజయవాడ పురపాలక సంఘం, ప్రజలు భూరి విరాళాలు యిచ్చి యీ విద్యాలయ అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

చేతి వస్తువుల సప్తాహం

వరంగల్లులో ప్రదర్శనం

వరంగల్లు, నవంబరు : "హస్త కళలను అభివృద్ధి పరచటానికి ఆధునికమైన అభ్యుదయ రీతులను అనుసరించాలనీ, చేతి పరిశ్రమలలో ఇటువంటి రీతులను మేళవించవలను ప్రవేశ పెట్టటకు ప్రభుత్వ పరిశ్రమల శాఖ పత్యర చర్యలను తీసుకోవాలని వరంగల్లు శాసన సభ్యులు శ్రీ భండారు నాగభూషణరావు అన్నారు.

పరకాండన అఖిల భారత చేతిపరిశ్రమల వారోత్సవాల సందర్భాన నిన్న, మొగిలయ్య స్మారక భవనంలో జరిగిన సమావేశంలో శ్రీ నాగభూషణరావు ప్రసంగిస్తూ, హస్త కళలలోనూ, చేతి పరిశ్రమలలోను వరంగల్ జిల్లాకు గల చారిత్రిక ప్రశస్తిని ఆయన ప్రస్తావించారు. వరంగల్లులో తయారయ్యే తివాచీలు, షతరంజీలు, దేశవ్యాప్తంగా ప్రసిద్ధి పొందినవనీ, ఉన్ని పరిశ్రమ ఎంతో ప్రగతి పొందాల్సిన స్థాయిలో ఉందన్నారు.

హనుమకొండ పురోద్యానంలోని పురమందిరంలో, వరంగల్ జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పింగళి ధర్మారెడ్డి గారు హస్తకళల—చేతి పరిశ్రమల వస్తు ప్రదర్శనాన్ని శనివారంనాడు ప్రారంభించటంతో ఈ వారోత్సవాలకు నాంది ప్రస్తావన జరిగింది.

ఈ ప్రదర్శనంలో జిల్లా, రాష్ట్ర, దేశముల నుండి ఎన్నికైన కళా వస్తువులు సేకరించి అమర్చారు.

నిన్న జరిగిన సమావేశానికి వరంగల్ పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ ఆలేళ్ల బుచ్చయ్యగారు అధ్యక్షత వహించారు.

వరంగల్లు జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ పి. ధర్మారెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభించారు. ఆయన, జాతీయార్థిక సౌష్ఠవంలో చేతి పరిశ్రమల ప్రాధాన్యతను వివరించారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి గారు పంపిన సందేశాన్ని స్థానిక పరిశ్రమల శాఖ అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ కిషన్ చదివారు.

జిల్లాల అఖిల పరిశ్రమల సంఘం అధ్యక్షుడు శ్రీ గోపాలరావు సభకు నివేదికను సమర్పిస్తూ జిల్లాలోని తివాచీ చిత్తడి, అద్దకం, రంగుల పరిశ్రమల చరిత్రను సంగ్రహంగా వివరించి, అఖిలభారత హస్తకళల సంస్థ నిర్వహిస్తున్న పాత్రనూ, వారోత్సవాల ప్రాధాన్యతనూ ప్రశంసించారు.

వరంగల్లు పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ అడువాల సత్యనారాయణరావు, షతరంజీ చేనేత సహకార సంఘం కార్యదర్శి శ్రీ గూడూరు మల్లయ్య, మేనేజర్ శ్రీ దేవులపల్లి రాజయ్యగార్లు ప్రసంగించారు.

సభాధ్యక్షులు శ్రీ ఆలేళ్లి బుచ్చయ్య తమ ప్రసంగంలో చేతి పరిశ్రమల అభివృద్ధికి ఎదుర్కొంటున్న సమస్యలనూ, పరిశ్రమకుటుంబాలు పొందుతున్న ఇబ్బందులూ మొదట పరిశీలన చేసి తొలగించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసికోవాలన్నారు.

పరిశ్రమకులు కూడా తమ సమస్యలను తామే పరిష్కరించుకోటానికి వీలుగా సహకార సంఘాలు కావాలన్నారు.

తరువాత, చేతిపరిశ్రమల తయారీ వస్తువులను గూర్చి దేశంలోనూ, విదేశాలలోనూ బాగా ప్రచారం చేయించి మార్కెటును కల్పించాలనీ, ఈ సంస్థలు తయారు చేసే వస్తువుల అమ్మకంపై ప్రస్తుతం ఇస్తున్న తాత్కాలిక రిబేటును, శాశ్వతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

గుంటూరు జిల్లా రాజకీయ బాధితుల క్రొత్త దరఖాస్తులు

గుంటూరు, నవంబరు 15 : గుంటూరుజిల్లాలో రాజకీయ బాధితులుగా భూములకోసం కొత్తగా దరఖాస్తు దాఖలు చేసేవారు తాము రాజకీయ బాధితులమని బుజువు చేసుకునేందుకు జైలు సూపరింటెండెంటు వద్దనుండి సర్టిఫికేటు లేకపోతే శ్రీ శరణు రామస్వామి చౌదరి, (ఎం.ఎల్.ఏ.), జిల్లా రాజకీయ బాధితుల సంఘ అధ్యక్షులు శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తిగార్ల సంయుక్త సర్టిఫికేటు మాత్రమే ప్రభుత్వము గుర్తిస్తుందని గుంటూరు ది. 2.10.65న జరిగిన గుంటూరుజిల్లా రాజకీయ బాధితుల మహాసభలో రెవిన్యూమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి చెప్పినట్లు గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ వి. శ్రీనివాసాచారి ప్రకటిస్తున్నారు.

[అక్టోబరు 9 వ తేదీ ఆంధ్రపత్రికలో జైలు సూపరింటెండెంటువద్ద నుండి కాని, శ్రీ శరణు రామస్వామి చౌదరి (ఎం. ఎల్.ఏ.) వద్దనుండిగాని లేక జిల్లా రాజకీయ బాధితుల సంఘ అధ్యక్షులు శ్రీ చావలి సూర్యనారాయణ వద్దనుండిగాని సర్టిఫికేటు కావాలని ప్రకటింప బడింది. అది సరికాదు. గుంటూరు జిల్లా రాజకీయ బాధితుల సంఘ అధ్యక్షులు శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తిగారు శ్రీ చావలి సూర్యనారాయణ గారు కాదని గమనించ గోరుతున్నాము. (సం.)]

19 వ ఆంధ్రరాష్ట్ర వెయిట్ లిఫ్టింగు. శరీర సౌష్ఠవ పోటీలు

విజయవాడ, నవంబర్ 14:19 వ ఆంధ్ర రాష్ట్ర వెయిట్ లిఫ్టింగు, శరీర సౌష్ఠవ పోటీలు 1966 జనవరి 15, 16 తారీఖులలో నాదర్లకోటలో యువజన సంఘ ఆధ్వర్యాన జరుగగలవని అసోసియేషన్ సహాయ కార్యదర్శి శ్రీ ఉ. శ్రీమన్నారాయణరావు ప్రకటిస్తున్నారు. పోటీదారులు తమ దరఖాస్తులను, ప్రెసిడెంటు, యువజన సంఘం, డి. యన్. అండ్ ఏ. కంపెనీ పర్కర్సు యూనియన్, సామర్లకోటకు 1966 జనవరి 14 వ తేదీలోపుగా చేరునట్లు పంపాలి.

ఇటీవల పశ్చిమ సరిహద్దులలో జరిగిన సైనిక చర్యల సందర్భంగా వీరోచితంగా పోరాడిన ఈ క్రిందివారికి రాష్ట్రపతి ప్రథమ వర్గానికి చెందిన విశిష్ట సేవా పతకాన్ని, మహావీరచక్ర బహుమతులను ప్రదానానికి ఆమోదించారు. చైనుండి మొదటి వరుస : (ఎడమనుంచి కుడికి) మేజర్ జనరల్ జోగీందర్‌సింగ్, గ్రూప్ కెప్టెన్, జి. కె. కె. జాన్, గ్రూప్ కెప్టెన్, డబ్ల్యు. ఎ. ఏ. లాయిడ్ అందరికీ (ప్రథమ వర్గ విశిష్ట సేవా పతకాలు) మధ్య వరుస : (ఎడమనుండి కుడికి) మేజర్ జనరల్ రణజీత్‌సింగ్, మహావీరచక్ర (మహావీర చక్రదండము) మేజర్ జనరల్ గుర్‌బక్ష్‌సింగ్, మహావీరచక్ర, మేజర్ జనరల్ హెచ్. కె. సిబాల్ మహావీరచక్ర. మూడవ వరుస : (ఎడమనుండికుడికి) మేజర్ జనరల్ యస్. యన్. కలాన్, బ్రిగేడియర్ కె. కె. సింగ్, బ్రిగేడియర్ ఆర్. డి. హిరా (అందరికీ మహావీరచక్రాలు)

రాజధాని వార్తలు

ఉద్యోగులను తగ్గించరాదు

నెల గురు ఏపి ఎన్ జి ఒ అభ్యర్థన

హైదరాబాద్, నవంబర్ 16 —రాష్ట్ర ప్రభుత్వ పరిపాలనా ఖర్చులో పదిశాతం తగ్గించాలన్న నిర్ణయం దుష్ఫల్యాలకు లోనవుతుందని ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్ రిట్రెంచ్‌మెంట్‌పై గురించి నెలగురు శాసన మండలి సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు.

అత్యవసర పరిస్థితి దృష్ట్యా అనివార్యమైనే పాదుపు పేరుతో పరిపాలనా సామర్థ్యాన్ని కుంటుపడనీయరాదనీ, అసలే తీవ్రంగా ఉన్న నిరుద్యోగ సమస్యను మరింత తీవ్రం చేయరాదనీ శ్రీయుతులు వి. పి. రామానాదరి, పి. శ్రీరామమూర్తి, వి. విజయరాఘవరాజు, ఎన్. టి. పి. వి. కూర్మాచార్యులు విజ్ఞప్తి చేశారు.

కార్యాలయాలలో పనిభారం ఇప్పటికీ హెచ్చుగా ఉన్నదనీ, రిట్రెంచ్‌మెంట్‌వల్ల ఈ భారం మరింత పెరుగగలదనీ వారన్నారు.

వివిధ పాఠశాలలోను తగినంతమంది సిబ్బంది ఇప్పటికీ లేదనీ, ఉపాధ్యాయులు ఎక్కువ పని చేస్తున్నారనీ, అందువల్ల విద్యా శాఖలో రిట్రెంచ్‌మెంట్‌ను అంగీకరించరాదనీ వారు అన్నారు. అత్యవసర పరిస్థితితో విద్యాభివృద్ధి అధికం కావాలే కాని కుంటుపడరాదన్నారు.

రాజధానిలో జాపనీస్ చలన చిత్రాల ప్రదర్శన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 11—నెమ్మదిగా మంగళవారంనాడు సికింద్రాబాద్ అలంకార్ టాకీస్‌లోను, నిన్న హైదరాబాద్‌లోని దిల్షాద్ టాకీస్‌లోను రెండు జాపనీస్ చలన చిత్రాలను ప్రదర్శించారు. ఇందులో ఒకటి డాక్యుమెంటరీ చిత్రం, నేటి జపాన్‌కు సంబంధించిన విశేషాలను ఇందులో చూపించారు. రెండవది "బిహోల్డ్ డై పవర్" అనే కథా చిత్రం.

అలంకార్ టాకీస్‌లో నైతే రెండు చిత్రాలు ప్రదర్శన ఏర్పాటయిన సందర్భంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి వాట్లాడుతూ, ఇటీవల కాలంలో జపాన్ వివిధ రంగాలలో అద్భుత పురోగతిని సాధించినదని అన్నారు. జపాన్ పద్ధతి పరిపాలన భారత దేశంలో, ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్‌లో బహుళ ప్రచారం పొందినదని ఆయన అన్నారు.

అంతకు ముందు జాపనీస్ కాన్సుల్—జనరల్ శ్రీ ఎన్. తకాసేకు, ప్రభుత్వ కార్యదర్శి శ్రీ మిడికీకి ముఖ్యమంత్రి స్వాగతం చెప్పారు.

శ్రీ తకాసే తన ప్రసంగంలో, ఈ చిత్రాలను ప్రదర్శించడానికి సహకరించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

దిల్షాద్ టాకీస్‌లో జరిగిన సభలో హైదరాబాద్ మేయర్ శ్రీమతి పరోజినీ దేవి పుల్లారెడ్డి స్వాగతం చెప్పారు.

జాపనీస్ చిత్రాలు రెండూ ప్రజలను విశేషంగా ఆకర్షించాయి.

ఏటా లక్ష టన్నుల కంపోస్టు తయారీ

హైదరాబాదు కార్పొరేషన్ నిర్ణయం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 14 : నాలుగవ ప్రణాళిక కాలంలో ఏడాదికి ఒక లక్ష టన్నుల కంపోస్టు ఎరువును తయారుచేయాలని హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ నిర్ణయించింది.

రాష్ట్రంలో అధికపారోత్పత్తిని సాధించేందుకు రసాయనిక ఎరువుల కొరత ఏర్పడిన కారణంగా గ్రామాలలోను, పట్టణాలలోను కంపోస్టు ఎరువులను తయారుచేయటాన్ని చేపట్టవలసిందని పురపాలక సంఘాలను అన్నిటినీ లోకల్ బాడీస్ డైరెక్టరు జనరల్ కోరింది. జనరల్ బాడీలలో 1.3 లక్షల టన్నుల కంపోస్టును తయారుచేసేందుకు కార్పొరేషన్ 225 ఎకరాల స్థలాన్ని సేకరించవలసి ఉంది.

ఈ కార్యక్రమంవల్ల కార్పొరేషన్‌కు తగినంత ఆదాయం రాబడులతోపాటు అధికపారోత్పత్తిలోను, కూరగాయల సేంద్రీయ పద్ధతిలో రైతులకు సహాయం చేయవచ్చు.

స్మశానంనుంచి మృతదేహం వెలికితీసిన ఉదంతం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 13 : నగర పోలీసులు నిన్న ఇక్కడ చాత్రినాకా పరిధిలో మేజిస్ట్రేటు ఉత్తర్వుపై, ఒక స్మశాన వాటిక నుంచి ఒక మధ్య వయస్కుని మృతదేహాన్ని వెలికి తీశారు.

ఆ వ్యక్తి తన భార్య ఉన్న గ్రామానికి కొంత కాలం క్రింటట వెళ్లాడని, అక్కడ మరణించాడని తెలుస్తున్నది.

అతని మృత దేహాన్ని ఇక్కడకు తీసుకువచ్చి, స్మశానంలో పాతిపెట్టారు.

మరణించిన వ్యక్తి తల్లి తనకుమారుని మరణానికి కుట్ర ఏదో దుష్టులుగా అనుమానిస్తూ ఫిర్యాదు చేసింది. కేంద్ర నేర పరిశోధక సిబ్బంది నిన్న డాక్టర్ భాస్కరరావు, ఉన్నత పోలీస్ అధికారుల సమక్షంలో మరణించిన వ్యక్తి శవాన్ని వెలికి తీశారు.

నగర పోలీస్ కేంద్ర నేర పరిశోధక విభాగం డిప్యూటీ కమిషనర్ శ్రీ పి. రామచంద్రారావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ ఖాజా అల్తాఫ్ అహ్మద్ గారల పర్యవేక్షణ క్రింద పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పరమేశ్వరరెడ్డి ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మద్రాసు, నవంబరు 14 : అమరుడయితే ప్రజలంతా, 6 అడుగుల పేజీలో లుప్తి పడటమో సంపేస్తుంది కాదులే, కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు, నేడిక్కడ హెచ్చరించారు.

భారత సైన్యం విశిష్ట కృషి

శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య ప్రశంస

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 11 : రాష్ట్ర శాసనసభ్యుల అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్య మొన్న సోమవారము నాడు, నిజామాబాద్‌జిల్లా బోధన్‌మండలి ప్రజల స్వచ్ఛందాల ఉద్యమం ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ, పాకిస్తాన్‌లోనంచి నిండిన పోరాటంలో భారతీయ సైన్యం నిరుపమానమైన ధైర్యసాహసాలను ప్రదర్శించి విశిష్టమైన కృషి చేసినదని అన్నారు.

న్యాయం చేయాల్సివచ్చినప్పుడు మన సైన్యం ఎన్నడూ ఉన్నదని, ఈ దైవ బంధంవల్లనే మన సైనికులు శత్రువులకు చెందిన సాటన్ టాంకులను ధ్వంసం చేయగలిగారని, మన కైదుపాములు శత్రువిమానాలను నేలకూల్చగలిగారని ఆయన చెప్పారు.

ప్రజలు జాతీయ రక్షణనిధికి విరివిగా విరాళాలను ఇవ్వాలని వారికి బహుపాట భోజనాన్ని మాని పొదుపు చేయాలని ఆయన ఉద్బోధించారు.

స్వామీ రామానందతీర్థకూడా సూర్యాపేటలో ప్రసంగించారు.

పరంగల్ జిల్లాలో అనావృష్టి వల్ల నష్టం

ప్రభుత్వానికి జిల్లా కాంగ్రెసు అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 11 : వరంగల్లుజిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వి. వెంకటరెడ్డి, పర్జానవల్ల వరంగల్ జిల్లాలో యేర్పడ్డ దుస్థితి నివారించటానికి ప్రభుత్వం వీలయిన అన్నిచర్యలను గైకొని, ప్రజలందరి ముఖ్యంగా రైతుల పరిస్థితి మెరుగు పరచాలని ప్రభుత్వానికి గట్టి విజ్ఞప్తి చేశారు.

ప్రభుత్వం తీసికొనగల చర్యలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సూచించారు.

కమ్యూనిస్టు యుద్ధం, చైనుల మరమ్మతు, రోడ్ల నిర్మాణం మొదలగు ఉపయోగకరమైన పనులలో పనియోగించుటంద్వారా, వ్యవసాయం కూలీలకు పని కల్పించటం, తక్కువ జీతాలను వాయిదా వేయటం, బకాయిలు ఉండిపోయిన మొత్తం పూర్తిచేసేట్లుగా అందరికీ ఉత్తర్వులు యివ్వటం, గ్రామాలో, చెరువు లోతట్టు భూములను సాగుచేసుకోవేందుకు రైతులకు యివ్వటం, చుట్టుపట్ల అడవులో, పనులను పుట్టగొడుగులు లేకుండా మేయకుండా కాపాడటం ప్రధానమైన పనులు కల్పించటం చేయడ్డ, కొనసాగించగలిగితే నిధులను బిల్లుకిరెట్టులను అప్పగించటం— యీ సర్వాన్నింటికి వెంటనే పూనుకొని రైతుజనానికి తక్షణసహాయం చేయగలిగితే ప్రభుత్వానికి గట్టి విజ్ఞప్తి చేశారు.

రక్షణావసరాలకు విదేశీమారకం ఆర్జన

బంగారం బాండ్లలో ప్రజలు విరివిగా పెట్టుబడి పెట్టగలరని శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆశాభావం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్, నవంబరు 16: దేశ రక్షణకు, అభివృద్ధికి వనరులను సేకరించేందుకు అవసరమైన విదేశీమారకద్రవ్యం సమకూర్చేందుకుగాను, ప్రజలు తమ బంగారాన్ని మందిసారంలో బంగారం బాండ్ల ద్వారా పెట్టుబడి పెట్టగలరని ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి ప్రగాఢ విశ్వాసం వ్యక్తపరిచారు.

నిన్న ప్రచురించిన "ఆంధ్ర ప్రదేశ్" పత్రిక రక్షణ అనుబంధం సంచికలో "స్వాతంత్ర్యరక్షణకు బంగారం" అనే శీర్షికతో ముఖ్యమంత్రి ఒక లేఖ వ్రాశారు. పాకిస్తాన్ దురాక్రమణ కొనసాగుతున్నదనీ మన సరిహద్దులపై శత్రువు పెద్దఎత్తున దృష్టిసారించి, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండవలసిన పరిస్థితి ఏర్పడిందనీ, నిరంతర జాగరూకత స్వాతంత్ర్యానికి మూల్యమనీ శ్రీ బ్రహ్మానంద రెడ్డి పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి తమ లేఖలో ఇలా పేర్కొన్నారు: "బంగారం అట్టి పెట్టుకోవడంద్వారా భారతీయులకు పుష్కలమైన ఉందనే విషయం నిస్సందేహం. అయితే మాతృదేశ గౌరవం పరిరక్షించవలసి వచ్చినప్పుడు వారి దేశభక్తి ఈ మహదవకాశం అధిగమించగలదనేది నిస్సంశయం.

"దేశరక్షణకు, అభివృద్ధికి, దేశవిదేశాలలోని

పంటల భీమా పథకం రాష్ట్రాలు చేపట్టేటట్టు

కేంద్రం యోచన: లోక్‌సభలో వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 17: పంటల భీమా పథకాన్ని రాష్ట్రాలు స్వేచ్ఛగా ప్రవేశపెట్టేటట్టు చేయగా, పంటలభీమా పై శాసనం చేయాలని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశించినట్లు, ఆహారవ్యవసాయ శాఖ ఉపమంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ నిన్న లోక్‌సభలో తెలుపుజేశారు.

ఈ అంశం పై వస్తున్న పలు ప్రశ్నలకు ఉపమంత్రి సమాధానమిస్తూ, ప్రవేశపెట్టడానికి ఉద్దేశించిన పంటల భీమా శాసనం సారాంశాన్ని మంత్రివర్గం పరిశీలిస్తోందన్నారు. దానిని ఆమోదించిన పిదప బిల్లుగా ప్రవేశపెట్టడానికి అనుమతించేందుకు పార్లమెంటరీ వ్యవహారాలశాఖామంత్రి చర్యలు తీసుకోగలరని శ్రీ షా నవాజ్‌ఖాన్ తెల్పారు.

పంటలకు భీమాను పబ్లిక్‌రంగం చేపడుతుందా? లేక ప్రైవేట్ కంపెనీలు చేపడుతాయా? అని పద్యులు ప్రశ్నించగా పబ్లిక్ రంగం మాత్రమే ఆ పథకాన్ని చేపడుతుందని ఆహారశాఖామంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బదులు చెప్పారు.

——:o:——

ధాన్య సేకరణ: ప్రభుత్వానికి పిల్లలమర్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 16—"ధాన్య వ్యాపారాన్ని గుత్తకు తీసుకుని ప్రభుత్వం రైతు దగ్గర్నించి నేరుగానే ధాన్య సేకరణకు పూనుకోవడం కాని -లేదా, ధాన్య లెవీ పథకంనుంచి మినహాయించిన మూడు జిల్లాలలో మారిరోజు ధాన్యం మిల్లర్ల ద్వారానే యిదే మాత్రం పై సేకరణ చేయాలి"అని ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడు ప్రభుత్వాన్ని కోరారు.

లెవీ పథకం ఇప్పుడున్న తీరులోనే అయితే మూడు జిల్లాలలో, వానలు లేమి కారణంగా, పంటలకు దెబ్బ తగిలినందువల్ల, క్షామ పరిస్థితుల వల్ల రైతుల స్థితిని బాగా దిగజార్చుతుందని ఆయన అన్నారు. "ప్రజలు ఈ లెవీ విధానం పట్ల భయపడుతున్నారని, దీనివల్ల, తొందర పెట్టడం, పీడించడంవంటివి సంభవమేమోనని భయంతోనే వారు దీనికి మార్పు కోరుతున్నారు" అయన అన్నారు.

— — :o:— —

బీహార్ నుంచి ఆహార ధాన్యాల రవాణా నిషేధం

పాట్నా, నవంబరు 17 : బీహార్ నుంచి బియ్యం,గోధుమ, గోధుమఉత్పత్తులరవాణాపై ఆంక్షలు విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. రాష్ట్రం పరిధిలో 20 మైళ్ల లోపున ఏ ప్రాంతానికి వదుల ద్వారాను, రైలు, మోటారు వాహనాల ద్వారా గాని వీటిని రవాణా చేయరాదని ఉత్తర్వు చేశారు. రాష్ట్రం వెలుపలకు ఆహార ధాన్యాల దొంగ రవాణా నిరోధించేందుకు ఈ చర్య తీసుకున్నారు. ఇది వెంటనే అమలులోకి వస్తుందని అధికార ప్రకటన జరిగింది.

——:o:——

భారత్ పాక పోరుపై పశ్చిమజర్మనీ వైఖరి

విజయలక్ష్మి పండిట్ ప్రకటన

బాన్, నవంబరు 17 : భారత పాకిస్తాన్ పోరాటం విషయమై పశ్చిమ జర్మనీ నాయకులతో తాము జరిపిన సంభాషణలు అతి సంతృప్తికరంగా ఉన్నాయని, పశ్చిమ జర్మనీ నాయకుల వైఖరిని తాము హర్షిస్తున్నామని పార్లమెంటు సభ్యులు శ్రీ విజయలక్ష్మి పండిట్ అన్నారు.

పశ్చిమ జర్మనీ ఛాన్సలర్ ఎర్హార్డ్‌తోను, విదేశాంగ మంత్రితోను తాము జరిపిన సంభాషణలపై విలేకరులు ప్రశ్నించగా శ్రీమతి పండిట్ పై విధంగా వివరించారు.

పోరాటం సమయంలో భారత విధానాన్ని పశ్చిమ జర్మనీలో అపార్థం చేసుకున్నట్లు ఆ సమయంలో యిక్కడ వార్తా పత్రికలు ప్రచురించిన వార్తలవలన విశదమైందని ఆమె అన్నారు.

భారత పాకిస్తాన్ పోరాటంపై కొన్ని ప్రజాసామ్య దేశాలు వహించినంత మాత్రాన తాము తప్పిదం నుండి బయట పడినట్లు పాకిస్తాన్ భావించరాదని ఆమె హెచ్చరించారు.

శ్రీమతి పండిట్ ప్రధాని శ్రీ శాస్త్రి ప్రత్యేక దూతగా జర్మనీ వెళ్లారు.

కాల్పుల విరమణను గౌరవించటానికి, భారత దేశం నుండి సేనలను ఉపసంహరించమనాని పాకిస్తాన్‌పై కొంత ఒత్తిడి తెబడుతుందని తాము ఆశిస్తున్నట్లు ఆమె పత్రికా విలేకరులకు తెలియ చేశారు. ఒత్తిడి అంటే ఆర్థికపరమైన ఆంక్షలని అర్థం రాదని ఆమె వివరించారు. భారత దేశంలోకి పంపబడిన అతిక్రమణ దారులకు పెకింగ్‌లో శిక్షణ యివ్వబడినట్లు భారత దేశం నమ్ముతున్నట్లు కూడా శ్రీమతి విజయలక్ష్మి పండిట్ తెలియ జేశారు.

Printed and Published for Nageswara Rao Estates Private) Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar. Vijayawada-3. Editor S. Sambhu Prasad. Phone: Vijayawada 2667, 6260

కాశ్మీర్‌లో పరిస్థితి

ప్రధాన మంత్రికి స్వతంత్ర పార్టీ సభ్యుల వివరణ

న్యూఢిల్లీ, నవంబరు 17: ఇటీవల కాశ్మీర్‌లో పర్యటించిన స్వతంత్రపార్టీ సభ్యులు కొంతమంది నిన్న ఇక్కడ ప్రధానమంత్రి శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రిని కలుసుకొని కాశ్మీర్‌లో పరిస్థితి గురించి వివరించారు.

కాశ్మీర్ రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి, పరిపాలన గురించి స్వయంగా తెలుసుకునేందుకుగాను సర్వశ్రీ దయాభాయ్ పటేల్, ఎన్. దండేకర్, సర్దార్‌రామ్‌సింగ్, భానూ ప్రతాప్‌సింగ్, సర్దార్ బసంత్‌సింగ్ ప్రభృతులు కాశ్మీర్ లోయలో పర్యటించారు.



గుంటకల్లు కాస్మోపాలిటన్ క్లబ్బువారు మాతృమంగా నిర్మించిన భవనమునకు ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అక్టోబరు 29 వ తేదీన ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర ఉక్కుగనుల శాఖామాత్యులు డా. నీలం సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు.



కేంద్ర కార్మికమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య లూనెం 8 వ తేదీన న్యూఢిల్లీలో వృత్తి విద్యల శిక్షణకు సంబంధించిన రాష్ట్ర డైరెక్టర్ల సమావేశంలో ప్రసంగిస్తున్నప్పటి దృశ్యం.

ఉద్యోగాల్లోని ఇండోనీసియా కమ్యూనిస్టుల బర్తరఫ్

—సుకర్నో ఉత్తర్వు

సింగపూరు, నవంబర్ 17 ఇండోనీసియాలో ప్రభుత్వోద్యోగాలలో వున్న కమ్యూనిస్టులను, వారి అనుయాయులను బర్తరఫ్ చేస్తూ అధ్యక్షుడు సుకర్నో ఉత్తర్వులు జారీ చేసినట్లు జకార్తా రేడియో నిన్న ప్రకటించింది

అక్టోబరు మొదటి తేదీన విఫలమైన తిరుగుబాటులో భాగస్వాములైన వారందరి బెడద నివారించుకొనాలనే ఉద్యమంలో యిది ఒక భాగమని యీ రేడియో ప్రసారం చేసింది.

తమ ఆధ్వర్యం క్రింద గల శాఖలన్నింటిలోను కమ్యూనిస్టులను బర్తరఫ్ చేస్తూ యిదివరకే వివిధ మంత్రులందరూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఇండోనీసియా అంతటా కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలనే కోరికను ప్రతిఘటించడంలో మాత్రం యింత వరకు అధ్యక్షుడు సుకర్నో కృతకృత్యులవుతూనే ఉన్నారు.

కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని దేశ వ్యాప్తంగా వినవస్తున్న అభిప్రాయాన్ని ఇండోనీసియాలోని ప్రతినిధుల సభ బలపర్చింది.

అక్టోబరు ఒకటవ తేదీన విఫలమైన తిరుగుబాటులో పాలు పంచుకొన్నందుకు కమ్యూనిస్టు పార్టీని నిషేధించాలని అధ్యక్షుని కోరుతూ ప్రతినిధుల సభ ఒక తీర్మానం చేసినట్లు అంటారా వార్తా సంస్థ ప్రకటించింది.

కమ్యూనిస్టు శక్తులను అణచి వేయవలసిందిగా రక్షణ మంత్రి జనరల్ నసూతియన్ ఆజ్ఞలు జారీ చేసినట్లు అంటారా వార్తా సంస్థ తెలియ చేసింది.

——:o:——

అమెరికా పర్యటన ఆహ్వానం

కమ్యూనిస్టుల విమర్శకు ప్రధానమంత్రి జవాబు

న్యూఢిల్లీ, నవంబరు 17 : అమెరికా పర్యటన ఆహ్వానానికి సంబంధించినంత వరకు ప్రధాన మంత్రిని బిడియం కల కన్యగా కమ్యూనిస్టులు చేసిన అభివర్ణనను శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న త్రోసిపుచ్చారు.

ఈ పోలిక తనకంటే కమ్యూనిస్టు నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీకి బాగా పరిస్తుందని శ్రీ శాస్త్రి అన్నారు.

శ్రీ శాస్త్రి నిన్న లోక్‌సభలో విదేశ వ్యవహారాలపై ప్రసంగిస్తూ, మొన్న శ్రీమతి లేనాచక్రవర్తి చేసిన విమర్శ గురించి ప్రస్తావించారు.

లావోస్ పోరాటం

తీవ్రం కాగల సూచన

బ్యాంకాక్, నవంబరు 16: లావోస్ వాయవ్య పరిహద్దులో లాయోలాండు పరిహద్దుకు సమీపంలో గల లౌఖౌక్ నగరం పథెట్‌లావోస్ కమ్యూనిస్టు సేనల వశమైందని అంతరంగిక మంత్రి, సైన్యాధిపతి అయిన జనరల్ ప్రాసాన్‌బారు సాతియన్ గత రాత్రి ప్రకటించారు.

తమకు అందుతున్నసమాచారాన్నిబట్టి లావోస్‌లో పోరాటం తీవ్రతరమవుతుందనే సూచనలు కానవస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

——:o:——

ప్రతిభావంతులతో కేంద్ర సలహా మండలి

రాజాజీ సూచన

మద్రాసు, నవంబరు 16 : దేశంలో ప్రస్తుత క్లిష్ట పరిస్థితి పరిష్కారానికి తగిన చర్యగా, వివిధ రంగాలలో నిపుణులైన వారితో జాతీయ మండలి ఏర్పాటు చేయాలని శ్రీ సి. రాజగోపాలాచారి కోరారు.

ఈ వారం 'స్వరాజ్య' పత్రికలో "అత్యవసర పరిస్థితి ఏమి కోరుతున్నది." అన శీర్షికలో రాజాజీ ఇలా పేర్కొన్నారు:

"అత్యవసర పరిస్థితి కొనసాగినట్లయితే, ప్రధాన మంత్రి ప్రస్తుత ప్రభుత్వాన్ని రద్దు చేయడం అవసరం. దాని స్థానంలో వివిధ రంగాలలో నిపుణులైన పార్టీ రహిత వ్యక్తులతో జాతీయ మండలిని ఏర్పాటు చేయాలి. అలాంటి వారివల్ల సత్వర ఉత్పత్తి, పంపిణీకు సంబంధించిన సమస్యలను పరిష్కారం కాగలవు. వాటితో ప్రత్యక్షంగాను పన్నిహితంగాను సంబంధం ఉన్న నిపుణులతో దేశీయ రంగాన్ని నిర్వహించవచ్చును. ఇటువంటి ధైర్యమైన చర్య తీసుకుంటే విదేశాలలో భారత్ కీర్తి ఇనుమడిస్తుంది. దేశ ప్రజలలో విశ్వాసం పెరుగుతుంది. ఇలాంటి మండలి ఏర్పాటు చేయడం వల్ల వచ్చే పార్లమెంటరీ ఎన్నికలలో కాంగ్రెస్ విజయావకాశాలు దెబ్బతినవు.

"45 కోట్ల మందిలో పార్టీలో సంబంధాలు లేని సమర్థులైన 12 లేదా 15 మంది వ్యక్తులను ఎన్నిక చేయడం కష్టతరమేనీ కాదు." అని ఆయన వివరించారు.

——:o:——

కేరళలో విద్యుత్ సప్లయి కోత

త్రివేంద్రం, నవంబరు 16: కేరళ రాష్ట్రంలోని పారిశ్రామిక వాణిజ్యదారులకు విద్యుత్ శక్తి సరఫరా 25 శాతం తగ్గించివేశారు. రాష్ట్రంలోని జలవిద్యుత్ కేంద్రాలలోని రిజర్వాయర్‌లలో నీరు చాలా తక్కువగా ఉండటం చేత యీ తగ్గింపు అవసరం ఉంటుంది. వచ్చే నెల దాకా యీ కోత అల్లాగే అంటుందని భావిస్తున్నారు.

ఆంధ్రపత్రిక

స్వర్ణోత్సవ సంచిక

గ్రంథాలయ ప్రతి

—0—

మీ గ్రంథాలయములందు తప్పక ఉండదగినది

కొద్ది కాపీలు మాత్రమే గలవు వెంటనే యీ క్రింది చిరునామాకు వ్రాసి కాపీ తెప్పించుకోండి

కాపీ వెల రు. 7-50 * పోస్టేజి రు. 2-00

7, తంబుశెట్టి వీధి, మద్రాసు—1 } మేనేజరు, ఆంధ్రపత్రిక.

మోగల్లు పంచాయితీ - టెండరు నోటీసు

పశ్చిమ గోదావరిజిల్లా, భీమవరం తాలూకా మోగల్లు గ్రామపంచాయితీ ఏరియాలో ఈ క్రింది పనులు చేయుటకు పంచాయితీ రిజిష్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలు వేసిన టెండర్లు, పదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని 23—11—1965 తేది మధ్యాహ్నం 3 గంటలకు తీసుకొనబడి అదేరోజు గం. 3—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. ధరావత్తు చెల్లించి రశీదు టెండరుకు జతపర్చవలెను. గడువుదాటి వచ్చిన టెండర్లు ఎంతమాత్రము పరిశీలింపబడవు. ఇతర వివరములు ఆఫీసు గడువేళలు వేళలందు తెలుసుకొనవచ్చును.

క్ర.నెం.	పని వివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు
		రు. పై.	రు.
1.	కె. నరసింహమూర్తి యింటినుండి పి. నాగయ్య యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	725—00	40/—
2.	కె. వెంకటరత్నం యింటినుండి ఎస్. వెంకటరత్నం ఇంటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	1050—00	55/—
3.	జి. వెంకన్న యింటినుండి ఎస్ కృష్ణానందం యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	680—00	35/—
4.	కె. ఏగేసు యింటినుండి ఎస్. ఆనందం యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	1290—00	65/—
5.	కె. మంగయ్య యింటినుండి డి. గంగయ్య యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	650—00	35/—
6.	యాదవులవీధికి రబ్బిష్‌రోడ్డు వేయుట.	1140—00	60/—
7.	జి. గంగయ్య యింటినుండి జి. రాముడు యింటివరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	775—00	40/—
8.	కె. శ్రీరాములు యింటినుండి గోస్తనది ఉత్తరమువైపుగట్టువరకు రబ్బిష్‌రోడ్డు వేయుట.	900—00	45/—
9.	సిహెచ్. సుబ్బన్న యింటినుండి హైవేస్ రోడ్డువరకు గ్రావెల్‌రోడ్డు వేయుట	1100—00	55/—
10	హైవేస్‌రోడ్డునుండి పి. రామకృష్ణంరాజు యింటివరకు గ్రావెల్‌రోడ్డు వేయుట.	800—00	40/—
11.	మెటల్‌రోడ్డు కె. మంగాపతిరాజు యింటినుండి మాదిగెగూడెం బోధి వరకు.	3000—00	150/—
12.	మెటల్‌రోడ్డు గోపురం నుండి సిహెచ్. వెంకన్న యింటివరకు	4500—00	225/—
13.	మెటల్‌రోడ్డు ఆంజనేయస్వామిగుడి నుండి పి. కాశిరెడ్డి యింటివరకు.	2800—00	140/—
14.	మెటల్‌రోడ్డు పి. కాశిరెడ్డి యింటినుండి వేంద్ర రైల్వేస్టేషన్ రోడ్డువరకు.	5000—00	250/—

(సం) బి హెచ్ శ్రీరామచంద్రమూర్తి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామపంచాయితీ, మోగల్లు.

వివిధ రంగాలకు సిమెంట్ సరఫరా

కంట్రోలు తొలగింపు తరువాత సక్రమంగా జరిగేందుకు మంత్రి శ్రీ సింగ్ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 17: నవీన పంచవర్ష ప్రారంభదినంనుంచి సిమెంట్ పై కంట్రోలు తొలగించిన తరువాత, వ్యవసాయ దారులతో సహా సిమెంట్ అత్యవసరమైన వర్గాలవారికి, వారి అవసరాలు తీరేటట్లు చూసేందుకు చర్యలు తీసుకుంటారు.

పరిశ్రమల శాఖ ఇష్టాగోష్ఠి సంప్రతింపులసంఘం సమావేశంలో నిన్న ఈ మేరకు పరిశ్రమలమంత్రి శ్రీ టి. ఎన్. సింగ్ హామీ ఇచ్చారు.

సిమెంట్ పై కంట్రోల్ తొలగించడానికి ప్రభుత్వం అంగీకరించడానికి గల కారణాలను మంత్రి వివరిస్తూ సిమెంట్ పారిశ్రామికులు వారు యిచ్చిన హామీలను పాటించినట్లయితే ప్రజలకు యిబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోడానికి ప్రభుత్వానికి అధికారం కలదని చెప్పారు.

కంట్రోలు తొలగించిన తర్వాత, ప్రభుత్వం సూచించి భవిష్యత్ అవసరాలు ఉదేశించిన ధరలకు అనగా సిమెంటు ధరలు సక్రమంగా చేసుకుని, శీఘ్రంగా ఉత్పత్తి పెంచడానికి కృషి చేస్తామని సిమెంట్ పరిశ్రమదారులు హామీ ఇచ్చినట్లు శ్రీ సింగ్ పేర్కొన్నారు.

సంవత్సరం వరకు ప్రస్తుతం ఉన్నదాని కంటే ఎక్కువ డివిడెండ్లు చెల్లించబోమని కూడా వారు ప్రభుత్వానికి హామీ యిచ్చినట్లు శ్రీ సింగ్ తెలియజేశారు.

భవిష్యత్తులో ఉత్పత్తిదారులు ధరలు పెంచగలరని సభ్యులు వ్యక్తపరచిన సందేహాలను గురించి మంత్రి ప్రస్తావించి నమ్మకంతోను ఆశతోను కొత్త ప్రయోగం ప్రారంభంకావాలని, కంట్రోలు తొలగించినతర్వాత జరిగే పనిని సంవత్సరాంతంలో సమీక్షించగలమని అన్నారు.

జాగ్రత్తగా పరిశీలించినతర్వాతనే కంట్రోలు తొలగించడానికి నిర్ణయించినట్లు ఆయన తెల్పారు. ఇది జయప్రదం కాగలదని శ్రీ సింగ్ ఆశాభావం వ్యక్తపరచారు.

విదేశాలకు పంపే ప్రతినిధి వర్గాలు

పార్లమెంటుకు మితవాద కమ్యూనిస్టు వర్గం నిరాకరణ

న్యూఢిల్లీ, నవంబర్ 17: భారత విదేశాంగ విధానాన్ని ముఖ్యంగా కాశ్మీర్ సమస్యపై తన నైపుణిని వివరించేందుకు, విదేశాలకు పంపే పార్లమెంటు సభ్యుల ప్రతినిధి వర్గాలలో చేరడానికి మితవాద కమ్యూనిస్టు పార్టీ నిరాకరించింది.

పార్లమెంటులోని మితవాద కమ్యూనిస్టు వర్గం నాయకుడు శ్రీ హిరేన్‌ముఖర్జీ ప్రధాన మంత్రికి ప్రభుత్వానికి విదేశాంగవిధానం నమూనా సూత్రాలను ప్రతిఘటించే కొంత మంది సభ్యులు ప్రతినిధివర్గాలలో ఏలా చేర్చుతున్నారని ప్రశ్నించినట్లు సమాచారమున్నది.

పార్లమెంటు రాగల సమావేశం హామీ యిచ్చిన విధంగా ముఖ్యమైన వ్యవహారాలపై, సమావేశాలు లేని సమయంలో ప్రతిపక్ష నాయకులతో ప్రభుత్వం సంప్రతింపులు జరపలేదని ఆరోపించారు.

కనిగిరి రిజర్వాయరు

నీరులేని పరిస్థితి : శ్రీనివాసులురెడ్డి ప్రకటన

నెల్లూరు, నవంబరు 16: "కె. సి. కెనాల్ నుండి నీరు కనిగిరి రిజర్వాయరుకు సప్లయి చేస్తే తప్ప లక్షల యకరాలలో పైరు ఎండిపోయే ప్రమాదాన్ని తప్పించ లేము" అని నెల్లూరు జిల్లా కొవ్వూరు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ కె. శ్రీనివాసులురెడ్డి ముఖ్యమంత్రికి, ఇరిగేషన్ మంత్రికి టెలిగ్రాములు యిచ్చారు. కొద్ది రోజులకు పడిపోయే నీరు మాత్రమే కనిగిరి రిజర్వాయరులో ఉన్నదని ఆయన తెలియచేశారు.

న్యూఢిల్లీ, నవంబరు 16 : భారత దేశంలో పర్యటిస్తున్న సోవియట్ ఉన్నత విద్య శాఖామంత్రి శ్రీ వై. పి. ఎల్యాట్‌సిన్ నేడు ఉపరాష్ట్రపతి డా. జాకీర్ హుస్సేన్, ప్రధాని శ్రీ శాస్త్రి, విద్యామంత్రి శ్రీ చాగ్లాను కలుసుకొని సంభాషణలు జరిపారు.

మెహతా ఆహ్వానానికి ఫిజీ సమాధానం

ఇంకా అందలేదట

లండన్, నవంబరు 16 : భారత దేశానికి తిరిగి వచ్చినట్లయితే తన భద్రతకు ప్రభుత్వం హామీ యివ్వగలదని భారత ప్రభుత్వం తరపున లండన్‌లోని రాయబారి శ్రీ జీవరాజు మెహతా వ్రాసిన లేఖకు నాగా విద్రోహ నాయకుడు శ్రీ ఫిజో యింత వరకు జవాబు వ్రాయలేదు. శ్రీ మెహతా నవంబరు 8వ తేదీన తమ లేఖను వ్రాశారు.

భారత దేశానికి రమ్మని అస్సాం ముఖ్యమంత్రి శ్రీ చాలిహా ఫిజోకు చేసిన బహిరంగ ఆహ్వానంపై కేంద్ర ప్రభుత్వం యీ విధమైన హామీ యిచ్చింది.

ఆర్.టి.సి. లో తాత్కాలిక సిబ్బంది ఇకనుంచి రద్దు

—శ్రీ వి.బి. రాజు ప్రకటన

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 15: "ఇక ముందు రాష్ట్ర రోడ్డు రవాణా కార్పరేషన్ తాత్కాలిక సిబ్బందిని నియమించదు"అని కార్పరేషన్ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు ఈ విషయాన్ని ప్రకటిస్తూ శాశ్వత సిబ్బందే లేక పని చేర్చుకొనే సిబ్బందో మాత్రమే ఉంటుందని వివరించారు. ఈ పని చేర్చుకొనేసిబ్బందిని శాశ్వత సిబ్బందిలో తీసుకొనే వరకూ వారికి శిక్షణ యిచ్చి కనీస వేతనాలు మాత్రమే యిస్తారు. ఈ చర్యతో తాత్కాలిక సిబ్బంది అనే అసంధిగ్ధ పరిస్థితి పోతుంది అని ఆయన విశదీకరించారు.

కండక్టర్లు ప్రయాణికులయెడ ప్రవర్తించే ప్రవర్తనపైనే రోడ్ రవాణాపని పర్తి సంతుష్టులు ఆధారపడి ఉంటాయని అందువల్ల వారు మర్యాదగా ప్రవర్తించాలని రోడ్ రవాణా సంస్థ అధ్యక్షులు శ్రీ వి. బి. రాజు యీ లోజు ఉదయం చిల్‌కుర్ నగర్‌లో కండక్టర్ల మూడు వారాల శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ చెప్పారు. కొందరు గువాస్తాలకు కూడ శిక్షణ యిస్తారు. ఇకముందు రోడ్ రవాణా సంస్థ అప్రెంటిస్సులను కూడ తీసుకుంటుంది. కండక్టర్లు ప్రజాభిప్రాయాన్ని గుర్తెరిగి ప్రవర్తించాలని శ్రీరాజు చెప్పారు. ఈసంస్థలో కండక్టర్లుగా డిపో సహాయస్థాలుగా పని చేర్చుకునే వారికి అయా నిధులనిర్వహణలో శిక్షణ యిస్తారు.

శాశ్వతమైన ప్రతిఫలానికి ఫిలిప్స్ ఎన్నుకోండి

ఫిలిప్స్ రేడియోలు కొన్ని లక్షల మంది దూరంగా ఇండే దేశమంతా నివసిస్తే, సాధారణంగా గ్రహస్థాయి ఫిలిప్స్‌వారు తమ రేడియోలలో 'తెలుసుకోండి-ఎట్లో' అనే వారి సాంకేతిక విజ్ఞానాన్ని పొందువరుస్తారు. ఇంతకంటే అమూల్యమైన సాధన సంపత్తి ఇంకొకటి ఉండదు. ఎన్ని తరహాది శ్రవణానందాన్ని అనుభవించడానికి పెట్టుబడి పెట్టండి - ఫిలిప్స్ రేడియోలు కొనండి.



మేస్ట్రో

—ప్రథమ శ్రేణిలో ప్రప్రథమమైనది

ప్రపంచమంతటా వందలాది షార్టు వేవు స్టేషనులను సరిగా ట్యూను చేయుటకు 'వై-క్యాప్' బ్యాండ్ స్ప్రెడింగ్ * శబ్దగ్రహణానికి గంభీరత నిచ్చి ఏకాకు కలిగించే సువగుపలమ రానీయకుండుటకు బ్యాండ్-పాస్ కంట్రోల్ * పటీవశ్య ఉత్పాదనకు 'వై-అంప్లీ' విధానము * అధునాతనమైన 'లో-లైన్' వాల్‌నట్ క్యాబినెట్.

మోడల్: B4CA37A/01

AC మెయిన్సుకు: 7 వోవర్ వాల్వులు: 6 వేవు బ్యాండులు.

వెల: రూ 898/-

ఎక్సైజు సుంకంతో సహా (ఇతర పన్నులు అదనము)

IW7/PHA/2794

మీ ఫిలిప్స్ డీలరుకు నమస్కరించు

అధునాతనమైన 'లో-లైన్' ఫిలిప్స్ రేడియోల శ్రేణిలో సరియైన మోడలును తీసుకొనుటకు ఫిలిప్స్ డీలరును సహకరించమని అడగండి. అనుమతించబడిన ప్రతి ఫిలిప్స్ డీలరు ప్రాంతీయలో శతాబ్దపొందిన నైపుణ్యమును కలిగి ఉంటారు. అసలైన ఫిలిప్స్ ఏవి కొనాలను అమ్ముతారు.

PHILIPS

అడగండి

ఫిలిప్స్ రేడియో

అధికారంపొందిన ఫిలిప్స్ రేడియో డీలర్లు:

చంద్రమోహన్ & కంపెనీ, బ్రంక్ రోడ్, కడప.

సిటీ ఎంపోరియమ్, స్టేషన్ రోడ్, నవర్‌పేట ఏలూరు

విజయ & కంపెనీ, మెయిన్ రోడ్, గుంటూరు.

వాసవి జనరల్ స్టోర్స్, తిమ్మన్‌వర్ల పోస్టు, గుంతకల్.

కె.యస్ కోసగీ & సన్స్, బాంకబజార్, కర్నూలు.

నేషనల్ సౌండ్ & ఎనర్జినీరింగ్ వర్క్స్

సిని ఆర్ట్ ఎంటర్ ప్రైజెస్, రేడియో సేల్స్ అండ్ సర్వీస్ మచనపల్లి.

సాయినాథన్ & కంపెనీ, బ్రంక్ రోడ్, నెల్లూరు.

వైజాగ్ రేడియో కంపెనీ, మెయిన్ రోడ్, విశాఖపట్నం.

మోడరన్ ఆటో స్టోర్స్ కాన్వెంట్ పీరి, విజయవాడ.

సిటీ ఎంపోరియమ్, రాష్ట్రపత రోడ్, తణుకు.

మెయిన్ రోడ్, కాకినాడ.